మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 07 సంచిక : 356 గురువారం 15 - 05 - 2025 పేజీలు: 8 వెల: 4


**మన మిత్ర' సేవలను సద్వినియోగం చేసుకోవాలి**




3లో..




## భారత ఓడరేవులో 21 మంది పాకిస్థానీలు

మన గళం, న్యూఢిల్లీ : భారత్–పాకిస్థాన్ మధ్య చెలరేగిన ఉద్రిక్తతలు ఇప్పుడిప్పుడే సద్దుమణుగుతున్నప్పటికీ దేశంలోని అన్ని ఓడరేవుల వద్ద కట్టుదిట్టమైన భద్రతను కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఒడిశా లోని పారదీప్

2లో..

## రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల భేటీ



- చైనాకు భారత్ షాక్.. ఇది మామూలు దెబ్బ కాదు

మన గళం, న్యూఢిల్లీ : భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్, త్రివిధ దళాధిపతులు బుధవారం నాడు భేటీ అయ్యారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'కు సంబంధించిన వివరాలను రాష్ట్రపతికి వీరు

2లో..



# ఏపీ అభివృద్ధి కోసం కొత్త ప్లాన్



- ☐ రూ.3,500 కోట్లతో నౌకా నిర్మాణ కేంద్రం
- ☐ రాష్ట్రంలో తీర ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టులు, పోర్టులపై సమీక్ష
- ☐ ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్
- ☐ అధికారులకు సీఎం పలు సూచనలు

మన గళం, అమరావతి : సుదీర్ఘ సముద్ర తీరం ద్వారా రాష్ట్రంలో పోర్ట్ ఆధారిత ఎకానమీని సాధించేందుకు ప్రణాళికతో పనిచేస్తోంది రాష్ట్ర ప్రభుత్వం. రాష్ట్రానికి ఉన్న 973.70 కిలో మీటర్ల సముద్ర తీరాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని మారిటైం ప్రాజెక్టులు నెలకొల్పే ప్రణాళికలను ప్రారంభించింది. రాష్ట్రంలో తీర ప్రాంతాల్లో చేపట్టే ప్రాజెక్టులు, పోర్టులపై సీఎం సచివాలయంలో చేసిన సమీక్ష లో పలు కీలక అంశాలను చర్చించారు. కేంద్ర ప్రభుత్వ పోర్ట్స్, షిప్పింగ్, వాటర్ వేస్ శాఖ సెక్రటరీ టీకే.రామచంద్రన్ తో పాటు పలువురు కేంద్ర రాష్ట్ర అధికారులతో జరిగిన సమావేశం లో రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న పోర్టులు, కొత్తగా నిర్మాణం అవుతున్న పోర్టుల స్థితిగతుల పై చర్చించారు.

**- ప్రతీ 50 కిలోమీటర్లకు ఒక పోర్ట్**

తీర ప్రాంతంలో ప్రతి 50 కి.మీ ఒక పోర్ట్ లేదా ఒక ఫిషింగ్ హార్బర్ నిర్మించాలనే ఆలోచనతో తాము ఉన్నామని సిఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వ అధికారులకు తెలిపారు. రాష్ట్ర విభజన సమయంలో నెల్లూరు జిల్లా దుగరాజపట్నంలో పోర్ట్, ఆధారిత పరిశ్రమల ఏర్పాటుకు నాడు కేంద్రం

2లో..



## ఆపరేషన్ సిందూర్‌పై అసత్య ప్రచారం

**తీవ్రంగా స్పందించిన భారత్**

మన గళం, న్యూఢిల్లీ : భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అనంతరం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేసిందన్న ఆరోపణలపై టర్కీ ప్రభుత్వ ఆధ్వర్యంలోని ప్రసార సంస్థ 'టీఆర్టీ వరల్డ్' ఎక్స్ ఖాతాను భారత ప్రభుత్వం బుధవారం నిలిపివేసింది.

2లో..

## ఎగుమతుల్లో రికార్డు స్థాయి పెరుగుదల



**మేక్ ఇన్ ఇండియా' సత్తా... రక్షణ ఎగుమతుల్లో కొత్త శిఖరాలు**

మన గళం డెస్క్ : భారత రక్షణ రంగం 'ఆత్మనిర్భర్ భారత్' స్ఫూర్తితో అద్భుత ప్రగతి సాధిస్తోంది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో దేశ రక్షణ ఎగుమతులు రూ. 23,622 కోట్లకు చేరి

2లో..

## ఇవి ఆయన నోరు జారిన మాటలు కావన్న షర్మిల

**ఆపరేషన్ సిందూర్ తో ఎంతో ఫేమస్ అయిన కల్నల్ సోఫియా ఖురేషీ**



మన గళం, అమరావతి : ఆపరేషన్ సిందూర్ లో ఎంతో కీలకంగా వ్యవహరించిన కల్నల్ సోఫియా ఖురేషీని ఉద్దేశించి మధ్యప్రదేశ్ మంత్రి, బీజేపీ నేత కున్వర్ విజయ్ షా చేసిన మతపరమైన, లైంగిక వివక్షాపూరిత వ్యాఖ్యలు అత్యంత అవమానకరమని, దిగ్భ్రాంతికి గురిచేశాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వ్యాఖ్యలు

2లో..



## ఎమ్మెల్సీ పదవికి జకియా ఖానం రాజీనామా

2లో..

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో విపక్ష వైసీపీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. అధికారం ఉన్నన్నాళ్లు పదవులు అనుభవించిన నేతలు ఒక్కొక్కరుగా పార్టీ నుంచి తప్పుకుంటున్నారు. ఎమ్మెల్సీలు, ఎంపీలు పార్టీతో పాటు తమ పదవులకు రాజీనామా చేశారు. తాజాగా ఆ పార్టీ ఎమ్మెల్సీ, శాసనమండలి డిప్యూటీ చైర్‌పర్సన్ జకియా ఖానం తన పదవికి రాజీనామా చేశారు. అలాగే పార్టీకి

## వైసీపీని వీడిన కొద్ది గంటల్లోనే బీజేపీలో చేరిన జకియా ఖానం



మన గళం, విజయవాడ : ఏపీలో ప్రతిపక్ష వైసీపీకి తాజాగా మరో షాక్ తగిలిన విషయం తెలిసిందే. ఆ పార్టీకి చెందిన సీనియర్ నేత, శాసన మండలి డిప్యూటీ చైర్‌పర్సన్‌గా వ్యవహరించిన జకియా ఖానం తన పదవికి, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె తన రాజీనామా లేఖను వ్యక్తిగత సిబ్బంది ద్వారా శాసనమండలి కార్యాలయానికి పంపించారు. అయితే, వైసీపీకి రాజీనామా చేసిన కొద్ది

2లో..

## ఏపీలో మెట్రో రైల్ ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగు



మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణాలు ఊపందుకుంటున్న సంగతి తెలిసిందే. ఆ నగరం పూర్తి అయితే కచ్చితంగా దాని ప్రభావం ఏపీలోని రెండు కీలక నగరాలైన విజయవాడ, విశాఖలోపై పడనుంది. ట్రాఫిక్ రద్దీ మరింత పెరిగిపోనుంది. అందుకే ముందు జాగ్రత్తగా ఆ రెండు జిల్లాలో మెట్రో ప్రతిపాదన తీసుకొచ్చింది కూటమి ప్రభుత్వం. ఇప్పటికే దీనికి కేంద్ర ప్రభుత్వం కూడా ఓకే చెప్పింది. ఇందులో భాగంగానే మెట్రో నడిచే ప్రాంతాల్లో భూసేకరణకు చర్యలు తీసుకుంది. అంతేకాకుండా, ఈ రెండు ప్రాజెక్టుల డీపీఆర్ లు సిద్ధం

2లో..

## మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం!

- లక్డీకపూల్ మెట్రో స్టేషన్ సమీపంలో ప్రతిష్ఠాపనకు నిర్ణయం
- టెండర్లను ఆహ్వానించిన జీహెచ్ఎంసీ



మన గళం, హైదరాబాద్ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత దివంగత కొణిజేటి రోశయ్య స్మారకార్థం ఆయన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) నిర్ణయించింది. ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఈ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ నగరంలోని లక్డీకపూల్ మెట్రో స్టేషన్ సమీపంలో ఉన్న కూడలిలో ఈ విగ్రహాన్ని ప్రతిష్ఠాపించనున్నారు.

2లో..

# ఆపరేషన్ సిందూర్ పై అసత్య ప్రచారం

**మొదటిపేజీ తరువాయి** పాకిస్థాన్ ఉపయోగించిన టర్కీ నిర్మిత డ్రోన్లు భారత గగనతలంలోకి చొరబడినట్లు ఫోరెన్సిక్ నివేదికలు వెల్లడైన కొద్ది రోజులకే ఈ చర్య తీసుకోవడం గమనార్హం. పాకిస్థాన్ చేసిన చొరబాటు యత్నాన్ని భారత రక్షణ దళాలు తక్షణమే తిప్పికొట్టాయి, భారత భూభాగానికి ఎలాంటి నష్టం జరగకుండా చూసుకున్నాయి. అదే సమయంలో, చైనా ప్రభుత్వ ఆధ్వర్యంలోని మీడియా సంస్థలైన గ్లోబల్ టైమ్స్, జిన్హువాలకు చెందిన ఎక్స్ ఖాతాలను కూడా కేంద్ర ప్రభుత్వం నిలిపివేసింది. పాకిస్థాన్‌తో ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో భారత సైన్యం గురించి ధృవీకరించని, తప్పుదోవ పట్టించే సమాచారాన్ని ఈ సంస్థలు వ్యాప్తి చేస్తున్నాయని ప్రభుత్వం పేర్కొంది. ప్రస్తుతం ఈ ఖాతాలను యాక్సెస్ చేయడానికి ప్రయత్నిస్తే, "ఖాతా నిలిపివేయబడింది. చట్టపరమైన డిమాండ్‌కు ప్రతిస్పందనగా భారతదేశంలో నిలిపివేయబడింది" అనే సందేశం కనిపిస్తోంది. 'ఆపరేషన్ సిందూర్' పేరిట పాకిస్తాన్ మరియు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద శిబిరాలపై భారత్ కచ్చితమైన వైమానిక దాడులు నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ దాడుల అనంతరం టీఆర్టీ వరల్డ్ తప్పుడు సమాచారం, నకిలీ వార్తలను ప్రచారం చేసినట్లు గుర్తించారు.

# రాష్ట్రపతితో సీడీఎస్, త్రివిధ దళాధిపతుల భేటీ

వివరించారు.

– చైనాకు భారత్ షాక్.. ఇది మామూలు దెబ్బ కాదు

రాష్ట్రపతి భవన్‌లో ఆర్మీ ఉన్నతాధికారులు తనను కలిసిన ఫోటోను రాష్ట్రపతి ముర్ము షేర్ చేశారు. సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్, ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్, నావల్ స్టాఫ్ చీఫ్ అడ్మిరల్ దినేష్ కె.త్రిపాఠి తనను కలుసుకున్నారని ఈ పోస్ట్‌లో రాష్ట్రపతి తెలిపారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను తెలియజేశారని చెప్పుకొచ్చారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా త్రివిధ దళాలు పోరాడిన తీరును రాష్ట్రపతి ఈ సందర్భంగా అభినందించారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్థాన్, పీఓకేలోని తొమ్మిది చోట్ల ఉగ్రశిబిరాలపై భారత త్రివిధ దళాల బలగాలు విరుచుకుపడ్డాయి. ఈ దాడుల్లో ఉగ్రశిబిరాలు నేలమట్టం కావడంతోపాటు 100 మందికి పైగా ఉగ్రవాదులు హతమయ్యారు. ఇందుకు బదులుగా భారత మిలటరీ, సివిలియన్ ఏరియాల్లో పాక్ దాడులకు దిగడంతో భారత్ సమర్థవంతంగా వాటిని తిప్పికొట్టింది. 11 పాకిస్థాన్ ఎయిర్‌బేస్‌లపై కీలక దాడులు జరిపింది. దీంతో కాళ్లబేరానికొచ్చిన పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన చేయడంతో అందుకు భారత్ అంగీకరించింది. ఉగ్రవాదంపై ఆపరేషన్ సిందూర్ కొత్త నిర్వచనం ఇచ్చిందని, టెర్రరిజం మూలాలు ఎక్కడున్నా భీకరంగా దాడులు చేస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హెచ్చరించారు. పాక్ న్యూక్లియర్ బ్లాక్‌మెయిల్‌కు లొంగే ప్రసక్తే లేదని, ఉగ్రశిబిరాలను సమూలంగా నాశనం



చేస్తామన్నారు. టెర్రరిజం, టెర్రరిజం వెనక ఉన్న ప్రధాన సూత్రధారులను వేర్వేరుగా చూడమన్నారు. భారత్‌ను, దేశ ప్రజలను పరిరక్షించేందుకు కీలక నిర్ణయాలు తీసుకుంటూనే ఉంటామని ప్రధాని స్పష్టం చేశారు.

# ఇవి ఆయన నోరు జారిన మాటలు కావన్న షర్మిల

**మొదటిపేజీ తరువాయి** కేవలం ఆయన నోరు జారిన మాటలు కావని, బీజేపీ మనస్తత్వంలో పేరుకుపోయిన కుళ్లుకు ఇది స్పష్టమైన నిదర్శనమని ఆమె అభిప్రాయపడ్డారు. ఓ మహిళా ఆర్మీ అధికారిణిపై బీజేపీ మంత్రి చేసిన వ్యాఖ్యలు సమాజంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన నేపథ్యంలో వైఎస్ షర్మిల స్పందించారు. "మంత్రి కున్వర్ విజయ్ షా, కల్నల్ సోఫియా ఖురేషీపై చేసిన మతతత్వ, లైంగిక వివక్షాపూరిత దాడి కేవలం మాటల్లో పొరపాటు కాదు. ఇది బీజేపీ మనస్తత్వంలోని కుళ్లును ప్రతిబింబిస్తుంది. ఆయన వ్యాఖ్యలకు మద్దతుగా చప్పట్లు కొట్టిన వారు ఈ విషయాన్ని మరింత ధృవపరిచారు" అని షర్మిల పేర్కొన్నారు. "మోదీ అండ్ కో గొప్పగా చెప్పుకునే 'కొత్త భారతదేశం' ఇదేనా? గౌరవనీయులైన మహిళా అధికారులను ఇంత నీచమైన మతోన్మాదంతో అవమానించడమేనా నవభారతం?" అని షర్మిల తీవ్ర స్వరంతో ప్రశ్నించారు. ఇది విడిగా జరిగిన సంఘటన కాదని, బీజేపీ మౌలిక సిద్ధాంతమే మతపరమైన ధృవీకరణపై ఆధారపడి ఉందని షర్మిల ఆరోపించారు. "దేశభక్తి ముసుగులో విద్వేషాన్ని దాచిపెట్టి, మతతత్వ రాజకీయాలు చేయడం బీజేపీకి అలవాటుగా మారింది. కేవలం ఎన్నికల లబ్ధి కోసం భారతీయుల మధ్య విభజన రేఖలు గీస్తూ, మన సమాజపు సున్నితమైన నిర్మాణాన్ని అస్థిరపరుస్తున్నారు" అని ఆమె విమర్శించారు.

# ఎగుమతుల్లో రికార్డు స్థాయి పెరుగుదల

**మొదటిపేజీ తరువాయి** చారిత్రక రికార్డు సృష్టిం చాయి. ఇది దేశ రక్షణ చరిత్రలోనే అత్యధి కం కావడం గమనార్హం. గత ఆర్థిక సంవత్సరం (2023–24)లో రూ.21,083 కోట్లుగా ఉన్న ఎగుమతులు, ఈ ఏడాది 12.04% వృద్ధిని నమోదు చేశాయి. 2013–14లో కేవలం రూ.686 కోట్లుగా ఉన్న ఎగుమతులు ఇప్పుడు ఏకంగా 34 రెట్లు పెరగడం 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమ పటిష్టతకు నిదర్శనమని రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ప్రస్తుతం భారత్ సుమారు 80 దేశాలకు రక్షణ ఉత్పత్తులను ఎగుమతి చేస్తుండగా... 2029 నాటికి ఈ ఎగుమతులను రూ.50,000 కోట్లకు చేర్చాలని రక్షణ మంత్రిత్వ శాఖ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇటీవల జరిగిన 'ఆపరేషన్ సిందూర్' భారత ఆయుధ వ్యవస్థల నాణ్యతను, సామర్థ్యాన్ని ప్రపంచానికి చాటిందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాగా, రక్షణ రంగ ఎగుమతుల్లో ప్రైవేటు సంస్థల వాటా రూ.15,233 కోట్లు కాగా, ప్రభుత్వ రంగ సంస్థలు రూ.8,389 కోట్ల విలువైన ఉత్పత్తులను అందించాయి. ముఖ్యంగాల ఎగుమతి పనితీరు గత ఏడాదితో పోలిస్తే 42.85% పెరగడం భారత రక్షణ ఉత్పత్తులకు అంతర్జాతీయంగా పెరుగుతున్న ఆమోదాన్ని సూచిస్తోంది. దేశీయ తయారీని ప్రోత్సహించడానికి ప్రభుత్వం విధానపరమైన సరళీకరణలు, ఆన్‌లైన్ అనుమతి వేదికలు వంటి అనేక చర్యలు చేపట్టింది. మందుగుండు సామగ్రి, ఆయుధాలు, విడిభాగాలు వంటి అనేక రకాల సైనిక పరికరాలను భారత్ విజయవంతంగా ఎగుమతి చేస్తోంది. ఈ గణనీయమైన వృద్ధి, దిగుమతులపై ఆధారపడే స్థాయి నుంచి రక్షణ ఉత్పత్తుల తయారీదారుగా, ఎగుమతిదారుగా భారత్ రూపాంతరం చెందుతోందనడానికి నిదర్శనం.

# ఎమ్మెల్సీ పదవికి జకియా ఖానం రాజీనామా

**మొదటిపేజీ తరువాయి** గుడ్ బై చెప్పారు. వ్యక్తిగత సిబ్బంది ద్వారా తన రాజీనామా లేఖను మండలి ఛైర్మన్‌కు పంపించారు. జకియా ఖానం స్వస్థలం అన్నమయ్య జిల్లా రాయచోటి. ఆమెను 2020 జూలైలో ఎమ్మెల్సీగా గవర్నర్ నామినేట్ చేశారు. దీంతో అప్పటి ప్రభుత్వం మండలి వైస్ ఛైర్మన్‌గా నియమించింది. కాగా, అధినాయకత్వంపై అసంతృప్తిగా ఉన్న ఆమె గత రెండేండ్లుగా పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇప్పటికే మంత్రి నారా లోకేశ్‌ను కుటుంబ సమేతంగా కలిశారు. దీంతో ఆమె పార్టీ మారుతారని జోరుగా ప్రచారం జరిగింది. ఎట్టకేలకు పార్టీకి గుడ్‌బై చెప్పారు. ఆమెతో కలిపి ఇప్పటివరకు వైసీపీకి చెందిన ఆరుగురు ఎమ్మెల్సీలు తమ పదవులకు రాజీనామా చేశారు. వారిలో జయమంగళ వెంకటరమణ, బల్లి కల్యాణ్ చక్రవర్తి, మర్రి రాజశేఖర్, కర్రి పద్మశ్రీ, పోతుల సునీతలు ఉన్నారు.



# వైసీపీని వీడిన కొద్ది గంటల్లోనే బీజేపీలో చేరిన జకియా ఖానం

**మొదటిపేజీ తరువాయి** గంటల్లోనే ఆమె కమలం పార్టీలో చేరడం గమనార్హం. విజయవాడలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి సమక్షంలో బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా జకియా ఖానం మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అందరికీ సమాన హక్కులు అమలు చేస్తున్నారని తెలిపారు. ముస్లిం మహిళలకు భరోసా కల్పిస్తున్నారని పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటికి చెందిన జకియా ఖానం 2020 జులైలో గవర్నర్ కోటా కింద ఎమ్మెల్సీగా నామినేట్ అయ్యారు. అనంతరం ఆమె శాసన మండలి డిప్యూటీ ఛైర్‌పర్సన్‌గా కూడా ఎన్నికయ్యారు. కొంతకాలంగా వైసీపీ అధిష్ఠానం పట్ల అసంతృప్తితో ఉన్న జకియా ఖానం తాజాగా తన పదవికి, పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. ఆమె రాజీనామాతో వైసీపీని వీడిన ఎమ్మెల్సీల సంఖ్య ఆరుకు చేరింది.

# భారత ఓడరేవులో 21 మంది పాకిస్థానీలు

**మొదటిపేజీ తరువాయి**




పోర్టు కు వచ్చిన ఓ ఓడ కలకలం రేపింది. ఆ ఓడలో 21 మంది పాకిస్థానీ సిబ్బంది ఉన్నట్లు అధికారులు గుర్తించడంతో కలకలం రేగింది. దాంతో ఆ పోర్టు భద్రతను మరింత పెంచారు. ఆ ప్రాంతంలో వెంటనే హై అలర్ట్ ప్రకటించారు. బుధవారం ఉదయం దక్షిణ కొరియా నుంచి సింగపూర్ మీదుగా ఓ నౌక పారదీప్ పోర్టుకు చేరింది. 'ఎమ్‌టీ సైరెన్' పేరుతో ఉన్న ఈ షిప్‌లో మొత్తం 25 మంది సిబ్బంది ఉన్నారు. ఈ షిప్ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సంస్థ కోసం ముడి చమురును తీసుకొచ్చింది. ఈ సందర్భంగా తనిఖీలు చేపట్టగా ఆ నౌకలోని సిబ్బందిలో 21 మందిని పాకిస్థానీలుగా గుర్తించారు. ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ నుంచి దీని గురించి సమాచారం అందడంతో వెంటనే ఒడిశా మెరైన్ పోలీసులు, సీఐఎస్‌ఎఫ్ భద్రతా సిబ్బంది అప్రమత్తమయ్యారు. పోర్టులో భద్రతను మరింత పెంచినట్లు మెరైన్ పోలీసు స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బబితా దుహేరి తెలిపారు. ఓడరేవు ప్రాంతంలో హైఅలర్ట్ ప్రకటించి పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రస్తుతం ఈ నౌక పోర్టుకు 20 కిలోమీటర్ల దూరంలోని 'పీఎం బెర్త్' వద్ద లంగర్ వేసి ఉంది. ఇందులో 11,350 మెట్రిక్ టన్నుల ముడి చమురు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ముడి చమురు అన్‌లోడింగ్ పూర్తయ్యేవరకు 25 మంది సిబ్బంది నౌక నుంచి బయటికి రాకుండా భద్రతాఏర్పాట్లు చేసినట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# ఏపీలో మెట్రో రైల్ ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగు

**మొదటిపేజీ తరువాయి** చేయడంతో పాటు టెండర్ల ప్రక్రియ కూడా రెడీ అయింది. ఈ నేపథ్యంలోనే మెట్రో రైల్ ప్రాజెక్ట్‌లో కీలక ముందడుగుపడింది. బ్యాంకు ప్రతినిధులతో ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ ఎండీ రామకృష్ణారెడ్డి సమావేశం అయ్యారు. తక్కువ వడ్డీకి రుణం ఇచ్చే బ్యాంకులతో సంప్రదింపులు జరిపారు. రుణాలు ఇచ్చేందుకు పలు విదేశీ బ్యాంకులు ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది జైకా, ప్రపంచ బ్యాంకు ప్రతినిధులు విశాఖ మెట్రోకు రూ.6,100 కోట్లు రుణం సమీకరించాలని, అలాగే విజయవాడ మెట్రోకు రూ.5,900 కోట్లు రుణం సమీకరించాలని నిర్ణయించారు.

# మాజీ సీఎం కొణిజేటి రోశయ్య కాంస్య విగ్రహం!

**మొదటిపేజీ తరువాయి** తొమ్మిది అడుగుల ఎత్తు ఉండే ఈ కాంస్య విగ్రహం ఏర్పాటుకు సంబంధించి జీహెచ్‌ఎంసీ అధికారులు ఇప్పటికే టెండర్ నోటిఫికేషన్‌ను జారీ చేశారు. అర్హులైన కాంట్రాక్టర్ల నుంచి బిడ్‌లను ఆహ్వానిస్తున్నారు. జూలై 4వ తేదీన కొణిజేటి రోశయ్య జయంతి సందర్భంగా ఈ విగ్రహాన్ని ఆవిష్కరించాలని జీహెచ్‌ఎంసీ భావిస్తోంది. ఈ దిశగా ఏర్పాట్లు ముమ్మరం చేసేందుకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. టెండర్ ప్రక్రియ పూర్తయిన వెంటనే విగ్రహ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం పాటు ఆర్థిక మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత తమిళనాడు గవర్నర్‌గా కూడా విశేష సేవలు అందించారు. ఆయన రాజకీయ అనుభవం, పరిపాలనా దక్షత తెలుగు ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి.

# ఏపీ అభివృద్ధి కోసం నయా ప్లాన్..!

అంగీకరించింది. కొత్త జిల్లా ఏర్పాటుతో తిరుపతి జిల్లా పరిధిలోకి వచ్చిన దుగరాజపట్నంలో షిప్ బిల్డింగ్ అండ్ రిపేర్ క్లస్టర్ ఏర్పాటు అంశంపై వారితో చర్చించారు. ఇనిషియల్ ఫీజిబులిటీ రిపోర్ట్ ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 2 వేల ఎకరాల్లో షిప్ బిల్డింగ్ సెంటర్ ఏర్పాటుకు నిర్ణయించారు. దుగరాజపట్నంలో నౌకా నిర్మాణం, మరమ్మతుల క్లస్టర్, గ్రీన్‌ఫీల్డ్ పోర్ట్‌తో కలిపి అభివృద్ధి చేస్తారు. 4 డ్రై డాక్‌లు, అవుట్ ఫిటింగ్ జెట్టీలు, షిప్ లిఫ్ట్ సౌకర్యం కలిగిన నౌకా నిర్మాణ కేంద్రం ఏర్పాటు చేయనున్నారు. షిప్ బిల్డింగ్ పరిశ్రమకు 1000 ఎకరాలు, అనుబంధ పరిశ్రమలకు మరో 1000 ఎకరాలు భూమి అవసరం ఉంటుంది. ఈ ప్రాజెక్టు చేపట్టడానికి కేంద్రం దాదాపు రూ.3,500 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేపడుతుంది. భూసేకరణతో పాటు పరిశ్రమకు అనువైన ప్రాంతంగా దీన్ని తీర్చిదిద్దుతారు.

ఇందుకోసం స్పెషల్ పర్మస్ వెహికిల్ ఏర్పాటు చేసి ప్రపంచ స్థాయి సంస్థలను ఆహ్వానించి ఇక్కడ షిప్ బిల్డింగ్ పరిశ్రమను ఏర్పాటు చేస్తారు. నౌకా నిర్మాణ కేంద్రం ద్వారా దాదాపు రూ.26 వేల కోట్ల పెట్టుబడులు వస్తాయి. ప్రత్యక్షంగా 5 వేల మందికి, పరోక్షంగా 30 వేల మందికి ఈ ప్రాజెక్టు ద్వారా లబ్ధి చేకూరుతుంది. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లేందుకు అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు.

## మన మిత్ర' సేవలను సద్వినియోగం చేసుకోవాలి

– కర్నూలు నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు



మన గళం,కర్నూలు నగరపాలక సంస్థ : రాష్ట్ర ప్రభుత్వం 'మన మిత్ర' పేరుతో అందిస్తున్న ఈ–సేవలను నగర పౌరులు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక మేనేజర్ యన్.చిన్నరాముడు సూచించారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో సచివాలయ సిబ్బందికి 'మన మిత్ర' బ్యానర్ బోర్డులను మేనేజర్ అందించారు.ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను ప్రజలకు అత్యంత సులువుగా అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం మన మిత్ర పేరుతో వాట్సప్ గవర్నెనెన్స్ తీసుకొచ్చిందన్నారు. వాట్సాప్‌లో 9552300009 నెంబర్ ద్వారా వివిధ రకాల ధృవీకరణ పత్రాలు, పన్ను చెల్లింపులు తదితర సేవలను ప్రతి పౌరుడు తన మొబైల్‌లోనే పొందవచ్చని తెలిపారు. దీనిని విస్తృత ప్రచారం కల్పించేందుకు ప్రతి సచివాలయం వద్ద బ్యానర్ బోర్డులను ఏర్పాటు చేస్తున్నట్లు మేనేజర్ వెల్లడించారు.

# డ్రగ్స్ రహిత సమాజ సాధనే లక్ష్యం కావాలి

–సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్





మన గళం,కర్నూలు సిటి : జిల్లా యువజన సంక్షేమ శాఖ, మరియు జిల్లా ఉపాధి కల్పనా శాఖ ఆధ్వర్యంలో సర్వోదయ ఐటిఐ కళాశాలలో డ్రగ్స్ దుర్వినియోగం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సెట్కూరు సీఈఓ వేణుగోపాల్ మాట్లాడుతూ డ్రగ్స్ దుర్వినియోగం లేని సమాజాన్ని సాధించటమనే లక్ష్య సాధన దిశగా ప్రభుత్వాలూ, సంస్థలూ, కుటుంబాలూ, వ్యక్తులూ అందరూ కలిసి పని చేయాలని కోరారు.ఏ డ్రగ్ నైనా వాడకూడని విధంగా వాడితే అది డ్రగ్ ఎబ్యూజ్ కిందకే వస్తుందని,ప్రిస్క్రైబ్ చేసిన డ్రగ్ ని ప్రిస్క్రైబ్ చేసిన డోస్ కంటే బాగా ఎక్కువగా తీసుకోవడం, అసలు ప్రిస్క్రైబ్ చెయ్యని డ్రగ్ వాడితే అది కూడా డ్రగ్ ఎబ్యూజ్ అవుతుందని, ఇలా చెయ్యడం ద్వారా తాత్కాలికంగా ఆనందం కలుగుతున్నా, లేదా వాస్తవ పరిస్థితుల నించి తప్పించుకోడానికి ఇలా చేస్తున్నా దాన్ని డ్రగ్ ఎబ్యూజ్ అనే అంటారని వివరించారు. డ్రగ్ ఎబ్యూజ్ వల్ల ఆరోగ్యం పాడౌతుందని, కుటుంబ సభులతో ప్రేమానుబంధాలు తగ్గిపోతాయని,ఆర్థిక ఇబ్బందులు ఏర్పడుతాయాని తెలిపారు. జ్ఞాపకశక్తి తగ్గిపోతుందని, అసలేమీ నేర్చుకోలేని స్థితికి చేరుకుంటారని,ఆలోచనలు కంట్రోల్ లో ఉండవని అందుకే విద్యార్థులు డ్రగ్స్ జోలికి పోకూడదని కోరారు. జిల్లా ఉపాధి కల్పనాధికారి సోమశివారెడ్డి మాట్లాడుతూ డ్రగ్ వ్యాపారులు విద్యార్థుల బలహీనతలను అవకాశంగా వాడుకొని వాహకులుగా మార్చి డ్రగ్స్ ఊభి లోకి లాగుతున్నారని ఇటువంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు.ఈ కార్యక్రమం లో సెట్కూరు పర్యవేక్షకులు శ్యామ్ బాబు,కళాశాల ప్రిన్సిపాల్ జీవరత్నం, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. సాధన దిశగా కృషి చేయాలి– సెట్కూరు సీఈఓ డాక్టర్ వేణుగోపాల్.

# 10 లక్షలు గోవిందకోటి రాసిన వారికి శ్రీవారి వీఐపీ బ్రేక్ దర్శనంఇప్పటికే వినియోగించుకున్న ముగ్గురు భక్తులు

మన గళం తిరుపతి: తిరుమల తిరుపతి దేవస్థానం వారు భక్తులకు స్వామివారి దర్శనం యువతలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని, సనాతన ధర్మంపై అనురక్తిని కల్పించడమే లక్ష్యంగా రామకోటి తరహాలో గోవింద కోటిని రెండేళ్ల కిందట తితిదే ప్రవేశపెట్టింది గోవిందకోటి రాసిన యువతకు వీఐపీ దర్శనాన్ని కల్పిస్తోంది 25 సంవత్సరాలు లేదా అంతకంటే తక్కువ వయసున్న వారు ఇందుకు అర్హులు 10,01,116 సార్లు రాస్తే రాసిన వారికి వీఐపీ బ్రేక్ దర్శనం కల్పిస్తారు. కోటిసార్లు నామాలు రాస్తే వారితోపాటు కుటుంబ సభ్యులందరూ వీఐపీ బ్రేక్ దర్శనం చేసుకోవచ్చు. తితిదే సమాచార కేంద్రాలు, పుస్తక విక్రయ కేంద్రాలు, ఆన్‌లైన్‌లో గోవిందకోటి నామాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి. 200 పేజీలుండే పుస్తకంలో 39,600 నామాలు రాయొచ్చు. 10,01,116 నామాలు పూర్తి చేయడానికి దాదాపు 26 పుస్తకాలు అవసరమవుతాయి. కోటి నామాల పుస్తకాలను రాయడానికి కనీసం మూడేళ్ల సమయం పడుతుందని తితిదే అంచనా వేసింది. గోవిందకోటి నామాల పుస్తకాన్ని పూర్తిచేసి తిరుమలలోని తితిదే పేష్కార్ కార్యాలయంలో అందిస్తే వారికి మరుసటి రోజు వీఐపీ బ్రేక్ దర్శనాన్ని కల్పిస్తామని పేష్కార్ రామకృష్ణ తెలిపారు

మొదటిగా కర్ణాటక విద్యార్థిని

మొదటిసారిగా 'గోవిందకోటి నామాల పుస్తకాన్ని కర్ణాటకకు చెందిన



కీర్తన గత ఏడాది ఏప్రిల్‌లో పూర్తి చేశారు బెంగళూరులో ఇంటర్ పూర్తి చేసిన ఆమె 10,01,116 సార్లు గోవింద నామం రాసి తితిదేకు సమర్పించారు. ఆ యువతికి తితిదే వీఐపీ బ్రేక్ దర్శనాన్ని కల్పించింది. అనంతరం మరో ఇద్దరు గోవిందకోటి నామాలను (10,01,116) రాసి వీఐపీ బ్రేక్ దర్శనం పొందారని తితిదే అధికారులు తెలిపారు ఇటువంటి మంచి అవకాశాన్ని యువత ముందుకు వచ్చి ఉపయోగించుకోవాలని తిరుమల తిరుపతి దేవస్థానం వారు తెలియజేశారు



# సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ ఈనెల 20న దేశవ్యాప్త సమ్మె

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానిక గ్రామపంచాయతీ కార్మికులు సమస్యలుపరిష్కరించాలని కోరుతూ ఈనెల 20 తారీఖున దేశవ్యాప్త సమ్మె నోటీసు సి ఐ టి యు అధ్యక్షులు ఎం ఏ ఎస్ గఫూర్మియా మండల కార్యదర్శి జీపీ వీరన్న ఆధ్వర్యంలో కోడుమూరు గ్రామ సర్పంచ్ భాగ్య రత్నమ్మ గారికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అజయ్ భాస్కర్ గారికి.సమ్మె నోటీస్ ఇవ్వడమైనది ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పోరాటం చేసి సాధించుకున్న 44 రకాల కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్మికులకు ఎనిమిది గంటల పని నుంచి. 10 గంటలు 12 గంటలు చేయించుకుంటున్నారని వెంటనే ఈ నాలుగు లేబర్కోడ్స్ రద్దు చేయాలని కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల్లోని పరిరక్షించాలి ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్లు అమలు చేయాలి మున్సిపాలిటీ కార్మికుల 21 వేల రూపాయలు వేతనం ఇస్తున్నారు అలాగే గ్రామపంచాయతీ కార్మికులకు కూడా కనీస వేతనం 21 వేల రూపాయలు చెల్లించాలి టెండర్ల విషయంలో



2015 నుంచి 2023 వరకు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులు కచ్చితంగా అమలు చేయాలని అలాగే ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం కల్పించాలని.వారు అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మధు బాబు. అచ్చమ్మ. మద్దిలేటి. సంజప్ప. వెంకటేశ్వర్లు. శివ. బజారి. మునుస్వామి తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు కంప్యూటర్ సర్టిఫికెట్లు పంపిణీ



మన గళం డోన్ పట్టణంలోని వివేకానంద కోచింగ్ సెంటర్ నందు కంప్యూటర్ కోర్స్ పూర్తి చేసుకున్న విద్యార్థిని, విద్యార్థులకుఈరోజు బుధవారం పట్టణం సి ఐ ఇంతియాజ్ బాషా, రూరల్ ఎస్ ఐ మమత లు చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగింది. అలాగనే విద్యార్థిని, విద్యార్థులకు శక్తి అప్ వలన కలిగే ఉపయోగాల గురించి అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమం లో వివేకానంద ఇన్స్టిట్యూట్ యజమాని యస్వంత్ రెడ్డీ, తదితరులు పాల్గొన్నారు.

# విద్య, ఉద్యోగాల సర్టిఫికెట్ ల అటే స్టేషన్ కోసం అభ్యర్థుల అవస్థలు ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న అభ్యర్థులు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో స్థానికంగా విద్య, ఉద్యోగాల సర్టిఫికెట్ ల అటే స్టేషన్ కోసం అభ్యర్థుల అవస్థలు పడుతున్నారు గజిటెడ్ సంతకం అవసరమైన వాళ్ళు ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు అటే స్టేషన్ చేయడంలో అధికారుల అలసత్వం వల్ల అభ్యర్థులు ఆఫీసుల చుట్టూ ప్రదక్షిణాలు చేస్తూ తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారు. ప్రజలకు ఆధార్ అడ్రస్ మార్పు కొరకు అప్లికేషన్ మీద గెజిటెడ్ సంతకాలు అవసరమవుతున్నాయి కానీ కోడుమూరు పట్టణంలో గెజిటెడ్ అధికారులు సంతకాల కొరకు ప్రజలు ప్రభుత్వ ఆఫీసుల చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఏ ఆఫీసుకు వెళ్లినా ఏ ఒక్క అధికారి స్పందించడం లేదు. కొంతమంది అధికారులు లోపలే ఉన్నప్పటికీ కింది స్థాయి సిబ్బంది ఆఫీసర్ లేదంటూ వెనక్కి పంపుతున్నారు. విద్యార్థులు, ఉద్యోగాల కోసం దరఖాస్తు చేయడానికి అభ్యర్థులు నానా అవస్థలు పడుతున్నారు. ఎంతమంది అధికారులు సంతకాలు పెట్టాలంటే భయాందోళనకు గురి అవుతున్నారు మనకెందుకు వచ్చిన కష్టం అన్నట్టు రేపు పొద్దున ఏదైనా జరిగితే మేము ఇరుక్కోవాలా అని సమాధానం చెబుతున్నారు. కోడుమూరు మండలంలో సర్టిఫికెట్లపై అటే స్టేషన్ చేయడంలో అధికారుల నిర్లక్ష్యం వల్ల సర్టిఫికెట్లు ధ్రువీకరణ ప్రక్రియలో ఆలస్యం అవ్వడం వల్ల విద్య, ఉద్యోగ, ఇతర అవసరాల కోసం సర్టిఫికెట్లు సమర్పించాల్సిన వారు గడువు సమీపించే కొలది మనోవేదనకు గురి అవుతున్నారు అటే స్టేషన్ చేయడంలో నిర్లక్ష్యం వల్ల ప్రజల పత్రాలు తిరస్కరించబడి అవకాశం ఉంది ఇది మరింత ఇబ్బందులకు దారితీస్తుంది.

అధికారుల అవగాహన లోపం:

అటే స్టేషన్ చేసేటప్పుడు అధికారులు ఎక్కడా తప్పులు జరుగుతాయో అని భయపడుతున్నారు.అటే స్టేషన్ ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులకు అవగాహన కల్పించాలి. అటే స్టేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలి ద్వారా ప్రజలకు త్వరగా సర్టిఫికెట్లు అందుతాయి. అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులకు గురి అవుతున్నారు ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించడానికి అధికారులకు మరింత శ్రద్ధ వహించాలి.

అటే స్టేషన్ అంటే ఏమిటి?

అటే స్టేషన్ అంటే ఏదైనా పత్రము లేదా సర్టిఫికెట్ యొక్క నిజ తను ధ్రువీకరించడం విద్య, ఉద్యోగ సర్టిఫికెట్లను ధ్రువీకరించడము వంటివి అటే స్టేషన్ కిందికి వస్తాయి.

సర్టిఫికేట్ నిజంగా ఉందని నిర్ధారించడానికి సంబంధిత అధికారి సంతకము మరియు సీలు చేయవలసి ఉంటుంది.


మండల స్థాయిలో అటేస్టేషన్ చేయి అధికారులు :

తాసిల్దార్, ఎంపీడీవో, ఇ ఆర్ డి ఓ, హై స్కూల్ హెడ్ మాస్టర్, ప్రిన్సిపాల్, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్, సర్కిల్ ఇన్స్పెక్టర్, గవర్నమెంట్ హాస్పిటల్ జూనియర్ డాక్టర్స్, ఎంఈఓ, వెటర్నరీ డాక్టర్, అగ్రికల్చర్ ఆఫీసర్, సూపర్నెంట్ ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్, సబ్ డివిజనల్ ఆఫీసర్స్, బ్లాక్ డెవలప్మెంట్ ఆఫీసర్స్, సెక్షన్ ఆఫీసర్

అధికారులు అలసత్వం ప్రజలకు ఇబ్బందులు

అటే స్టేషన్ చేయడంలో ఆలస్యం వల్ల విద్యార్థులు ఉన్నత చదువులు చదవడానికి, ఉద్యోగాల కోసం , విదేశాలకు వెళ్లడానికి ,దరఖాస్తు చేయడానికి ఇబ్బందులకు గురవుతున్నారు.. ఈ ప్రక్రియ ఆలస్యం అవ్వడం వలన ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఇక్కడ గజిటెడ్ సంతకాలు చెయ్యబడవు అని ఒక ఒక ఆఫీస్ ముందు బోర్డు కూడా పెట్టారు

అధికారులు స్పందించడం లేదు:



హనుమంతు కోడుమూరు వెంకటేశ్వర నగర్ - ట్రాక్మెన్ గా తుగ్గలి మండలంలో పనిచేస్తున్నాను. రైల్వే డిపార్ట్మెంట్ ఎక్సమ్ అప్లై చేయడం కొరకు వచ్చాను. అధికారులు అందరూ కూడా గజిటెడ్ సైన్స్ వేయమని అడిగితే ఎవరు స్పందించడం లేదు. రెండు రోజుల నుంచి ఆఫీసుల చుట్టూ తిరిగి సమయము, డబ్బు వృధా అవుతోంది. చివరకు ఎంఈఓ మేడం సంతకం చేయడంతో ఊపిరి పీల్చుకున్నాను. ప్రతి దానికి సంతకం అవసరం పడుతుంది కాబట్టి గెజిటెడ్ అధికారులు ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇబ్బంది లేకుండా సంతకాలు చేయవలసిందిగా ప్రజలందరూ గజిటెడ్ అధికారులను కోరుతున్నారు

## ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త, కార్మిక ,గ్రామీణ కూలీల సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చిన వామపక్ష పార్టీలు

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో నేడు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈనెల 20వ తేదీన జరిగే దేశవ్యాప్త, కార్మిక ,గ్రామీణ కూలీల సమ్మెను జయప్రదం చేయాలని, ఉమ్మడి వామపక్ష పార్టీలు,కార్మిక సంఘాలు, రౌండ్ టేబుల్ సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సమావేశం నకు అధ్యక్షులుగా, ఏఐటియుసి మండల కార్యదర్శి ,మద్దూరు చిన్న రాముడు, సిఐటియు మండల కార్యదర్శి జి వీరన్నలు నిర్వహించగా, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బి కృష్ణ,, సిపిఐ మండల కార్యదర్శి బి రాజు,, సిపిఎం సీనియర్ నాయకులు గఫూర్మియా మండల కార్యదర్శి కే రాజు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి మాధవస్వామి, సిఐటియు చేనేత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె లక్ష్మన్న లు హాజరై ప్రసంగిస్తూ, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం, కార్మికుల పట్ల, రైతుల పట్ల ,కూలీల పట్ల ,వివక్షత చూపుతూ వారు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి, కొత్త చట్టాలను తీసుకువచ్చి, కార్మికుల, రైతుల, కూలీలకడుపు కొట్టేందుకు ప్రయత్నిస్తుందని, అందుకోసమే దేశవ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చామని వారు తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటియుసి, సిఐటియు, కార్మిక సంఘాల నేతలు, గడ్డం నాగరాజు, బి కుమార్, స్వచ్ఛభారత్ కార్మికులు, ఆటో కార్మికులు ,ప్రజాసంఘాల నాయకులు,

కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు




## కేంద్రానికి ఆర్‌బిఐ భారీ డివిడెండ్?




మన గళం రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) ఖజానాను ఖాళీ చేసే పనిలో మోడీ సర్కార్ పడినట్లు తెలుస్తోంది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2024-25కుగాను కేంద్రానికి ఏకంగా రూ.2.25 లక్షల కోట్ల నుంచి రూ.2.75 లక్షల కోట్లు డివిడెండ్ చెల్లించేందుకు ఆర్‌బిఐ సిద్ధం అవుతోందని టైమ్స్ ఓ కథనంలో వెల్లడించింది. ఈ భారీ డివిడెండ్‌ను ప్రస్తుత నెలలోనే ప్రకటించనుందని ఆర్థికవేత్తలు, విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గతేడాది రూ.2.10 లక్షల కోట్ల డివిడెండ్ అందించింది. ఈసారి దానిని మరింత పెంచనుందనే అంచనాలు వెలుపడుతున్నాయి. ఈ మొత్తం చెల్లిస్తే ఆర్థిక సంవత్సరం 2025-26 కోసం వార్షిక బడ్జెట్‌లో అంచనా వేసిన రూ. 2.2 లక్షల కోట్లు మించిపోతుంది. రూపాయి మారక విలువను కాపాడేందుకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇటీవల రికార్డు స్థాయిలో డాలర్ అమ్మకాలు చేపట్టింది. 2024 సెప్టెంబర్ ముగింపు నాటికి భారత్ వద్ద రికార్డ్ స్థాయిలో 704 బిలియన్ డాలర్ల విదేశీ మారకం నిల్వలున్నాయి. కాగా.. 2024 ఏప్రిల్ నుంచి ఫిబ్రవరి 2025 మధ్య రికార్డ్ స్థాయిలో 371.6 బిలియన్ డాలర్లను విక్రయించిందని అంచనా. పెద్ద ఎత్తున నగదు లభ్యత కార్యకలాపాలు చేపట్టింది. ఈ నిధులు కేంద్ర ప్రభుత్వానికి ఆర్థిక లోటును తగ్గిస్థాయని, ప్రభుత్వ వ్యయం, బ్యాంకింగ్ వ్యవస్థలో లిక్విడిటీని సైతం పెంచుతుందని నిపుణులు పేర్కొంటున్నారు.


# త్వరలో లాంచ్ కాబోయే ఈవీ కార్లు ఇవే..!

మన గళం: ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ అమాంతం పెరుగుతుంది. చాలా దేశాల్లో క్రూడ్ ఆయిల్ వినియోగాన్ని తగ్గించడంతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం ఈవీ వాహనాలపై ప్రత్యేక సబ్సిడీలను అందిస్తున్నాయి. అయితే ఈవీ వాహనాల్లో స్కూటర్లు ఎక్కువ ప్రజాదరణ పొందినా ఇటీవల కాలంలో ఈవీ కార్ల కొనుగోలు కూడా భారీగా పెరుగుతున్నాయి. ఎలక్ట్రిక్ వాహనాల విభాగం రోజురోజుకూ వృద్ధి చెందుతుంది. అగ్రశ్రేణి కార్ల తయారీ సంస్థలన్నీ ఐసీఈ నుంచి నుండి ఈవీ వాహనాలవైపు వేగంగా మారుతున్నారు. కియా, మహీంద్రా, మారుతి సుజుకి, టాటా ఎంజీ వంటి కంపెనీలు కొత్త కార్లను లాంచ్ చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. కియా క్లావిస్ ఈవీ: కియా క్లావిస్ ఈవీ త్వరలో లాంచ్ కానుంది. కియా కంపెనీ ఇప్పటికే ఈ మోడల్ ఇంధన వెర్షన్‌ను ప్రవేశపెట్టింది. ఈ మోడల్‌లో భవిష్యత్‌లో ఈవీ వెర్షన్ లాంచ్ కానుందని నిపుణులు చెబుతన్నారు. ఈ మోడల్ హాట్ సెల్లింగ్ ఉత్పత్తిగా ఉంది. క్రెటా ఎలక్ట్రిక్ నుండి చాలా కీలకమైన హార్డ్‌వేర్‌ను తీసుకుంటుందని పలు నివేదికలు వెల్లడిస్తున్నాయి మోడల్ రెండు బ్యాటరీ కాన్ఫిగరేషన్‌లలో అందించే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు.

ఎంజీ ఎం9: భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో ప్రదర్శించిన జేఎస్‌డబ్ల్యూ ఎంజీ ఎం9ని భారత మార్కెట్‌కు త్వరలో తీసుకురానుంది. ఎంజీ ప్రీమియం శ్రేణిలో ఉన్న ఈ కారు 90 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీతో వస్తుంది. అలాగే ఈ కారును ఓ సారి ఛార్జ్ చేస్తే దాదాపు 430 కి.మీ. మైలేజ్ అందిస్తుందని కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు.

మహీంద్రా ఎక్స్‌యూవీ 3ఎక్స్ఓ : మహీంద్రా కంపెనీ ఎక్స్‌యూవీ 3 ఎక్స్ఓ కారును ఈవీ వెర్షనలో త్వరలో లాంచ్ చేయనుంది. ఈ కారు 2025 చివర్లో మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది. ఈ లాంచ్ గురించి కంపెనీ ఇంకా అధికారిక ప్రకటన చేయలేదు. అధికారికంగా లాంచ్ అయిన తర్వాత, ఈ మోడల్ టాటా పంచ్ ఈవీకు నేరుగా పోటీగా ఉంటుందని నివేదికలు వెల్లడిస్తున్నాయి.

టాటా హారియర్ ఈవీ: 2025 బీఎంజీఈ సమయంలో టాటా కంపెనీ హారియర్ ఈవీను ప్రదర్శించింది. టాటా కంపెనీ ఈ కారుకు సంబంధించిన అన్ని పరీక్షలను దాదాపు పూర్తి చేసిందని, త్వరలోనే హారియర్ ఈవీ మార్కెట్‌ను పలుకరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2025 ముగిసేలోపు ఈ కారు మార్కెట్‌లో లాంచ్ అయ్యే అవకాశం ఉంది.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం

అమర వీరుడు సుఖ్‌దేవ్

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో ముగ్గురు అమర వీరుల త్యాగం మరువ లేనిది. పంజాబ్ కేసరి బిరుదాంకితులైన, ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు లాలా లజపత్ రాయ్ సైమన్ కమీషన్ కు వ్యతిరేకంగా లాహోర్ లో జరిగిన నిరసన ఊరేగింపులలో ఇంగ్లీషు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్ చేతిలో ఘోరంగా లాఠీ దెబ్బలు తిని, 1928 నవంబరు 17న మరణించారు. ఈ క్రమంలో లజపత్ రాయ్ హత్యకు ప్రతీకారంగా, స్కాట్ ను హతమార్చే వ్యూహం అమలులో పొరపాటున స్కాట్ అనుకుని జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను ముగ్గురికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు. భగత్ సింగ్, రాజ్‌గురుతో పాటు సుఖ్ దేవ్ థాపర్ ను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో సాయంకాలం ఉరి తీశారు. అలా ఆ ముగ్గురు త్యాగ మూర్తులు అమరులైనారు. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 – మార్చి 23, 1931) భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమ కారుడు. ఆయన భగత్ సింగ్, రాజ్‌గురుల సహచరుడు. సుఖ్ దేవ్ హిందూస్తాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్ అనే సంస్థలో ముఖ్యమైన నాయకుడు. లాహోర్ నేషనల్ కాలేజిలో భారత పురాతన ఔన్నత్యాన్ని అధ్యయనం చేయడానికి, ప్రపంచ విప్లవ పరిణామాలు పరిశీలించడానికి ఒక అధ్యయన కేంద్రాన్ని (స్టడీ సర్కిల్) ప్రాంభించాడంటారు. తన సహచరులైన భగత్ సింగ్ , కామ్రేడ్ రామచంద్ర, భగవతీ చరణ్ వోహ్రా లతో కలిసి లాహోరులో “నవ జవాన్ భారత సభ” ప్రారంభించాడు. దేశ స్వాంతంత్ర్యానికి యువతను ఉత్తేజితులను చేయడం, ప్రజలలో హేతు వాదాన్ని పెంపొందించడం, మత వైషమ్యాలను నిరోధించడం, అంటరాని తనాన్ని అరికట్టడం ఆ సంస్థ ఆశయాలు. పండిట్ రామప్రసాద్ బిస్మిల్, చంద్రశేఖర ఆజాద్‌ల ప్రభావం సుఖదేవ్‌పై బలంగా ఉండేది. ఖైదీల పట్ల చూపుతున్న అమానుష విధానాలకు వ్యతిరేకంగా 1929లో జరిగిన నిరాహార దీక్షలో సుఖదేవ్ పాల్గొన్నాడు. 1927లో భారత దేశానికి వచ్చిన సైమన్ కమిషన్ లో ఒక్క భారతీయుడైనా లేనందుకు నిరసనగా, ఉద్యమంలో లాలా లజపత్ రాయ్ కీలక పాత్ర వహించి, సైమన్ కమిషన్‌ను బహిష్కరించాలి అంటూ పంజాబ్ అసెంబ్లీలో ఆయన తీర్మానం పెట్టి గెలిపించారు. ఇది ప్రభుత్వానికి కంటగింపుగా మారింది. అక్టోబర్ 30, 1928న ఆ కమిషన్ లాహోర్ రాగా, లాల్‌జీ కూడా అహింసతో, మౌనంగా సైమన్ వ్యతిరేక కార్యక్రమాన్ని నిర్వహించారు. మౌనంగా ఉద్యమిస్తున్న వారిపైన కూడా లాఠీ చార్జికి ఆదేశించాడు పోలీసు సూపరింటెండెంట్ జేమ్స్ ఏ స్కాట్. తను స్వయంగా లాల్‌జీ మీద దాడి చేసి, లాల్‌జీ ఛాతీ మీద లాఠీతో స్కాట్ తీవ్రంగా కొట్టాడు. ఆ దెబ్బలతోనే లాల్‌జీ నవంబర్ 17న చనిపోయాడు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చు కోవాలని నిర్ణయించు కున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హత మార్చడానికి విప్లవ కారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్, సుఖ్‌దేవ్ థాపర్ లతో భగత్ సింగ్ చేతులు కలిపాడు. డీఎస్పీ జే. పీ. సాండర్స్ కనిపించినప్పుడు పొరపాటుగా స్కాట్ అనుకుని, జైగోపాల్ ఆయనను కాల్చమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. ఫిరోజ్ పూర్లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హత మార్చినందుకు గాను వారికి 1930లో అక్టోబర్ 7వ తేదీని ఈ మరణ శిక్షను ఖరారు చేశారు.

భగత్ సింగ్ సహా ముగ్గురికి ఉరిశిక్ష ఖరారు చేసిన తీర్పు వివరాలను ప్రచురించారు. ఔెుతీతీుఙత్ శీట జుఇవఎబ్ఱశీఅ ాఅ ావత్‌వఅఎవ ాట ఐమ్ఘ్‌ష్ర అనే విడుదల చేసిన పత్రంలో 1930 అక్టోబర్ 7వ తేదీన ఉరిశిక్ష విధిస్తూ తీర్పిచ్చినట్లు స్పష్టంగా ఉంది. 1931, మార్చి 23న ఉరిశిక్ష అమలు చేసినట్లు మరో పత్రంలో వివరాలు ఉన్నాయి. జైలు సూపరింటెండెంట్ సంతకం చేసిన పేపర్‌ను టైమ్స్ ఫ్యాక్ట్ చెక్ గుర్తించి బహిర్గతం చేసి, లాహోర్ లోని పంజాబ్ శాఖలో ఈ పత్రాలను ఇటీవల ప్రదర్శనకు ఉంచారు. 1930 అక్టోబర్ 7 న న్యాయ స్థానము తీర్పును వెలువరించింది. తీర్పు 281 పేజీల్లో ఇవ్వబడింది. విచారణ ఎదుర్కొన్న వారందరికీ వివిధ శిక్షలు ఇవ్వబడ్డాయి. ఉరిశిక్ష: 1.భగత్ సింగ్ 2. సుఖ్ దేవ్ 3. రాజగురులకుబీ అలాగే ఆజన్మాంతర జీవిత ఖైదు: 1.కిశోరీ లాల్ 2. మహావీర్ సింహ (అండమాన్లో 9 రోజులు నిరాహార దీక్ష చేసి అమరుడయ్యాడు. 3. విజయ్ కుమార్ సింహ 4. శివవర్మ 5. గయా ప్రసాద్ 6. జయ దేవ్ కపూర్ 7. కమల్ నాథ్ తివారి లకుబీ అలాగే జీవిత ఖైదు: 1.కుందాన్లాల్ ( 7 సంవత్సరాలు) 2. ప్రేమదత్ ( 5 సంవత్సరాలు)లకుబీ అలాగే అజయ్ ఘోష్, సురేంద్రనాథ్ పాండియ ఇంకా జితేంద్రనాథ్ సన్యాల్ లను విడిచి పెట్టారు. విచారణలో ఉన్న వారందరూ కోర్టులను బహిష్కరించడం వలన తీర్పును లాహోర్ లోని సెంట్రల్ జైలులో వినిపించారు. తమను యుద్ధ ఖైదీలుగా గుర్తించడం ద్వారా ఉరి తీయ కుండా కాల్పుల బృందం చేత హత మార్చాలని జైలులో ఉన్నప్పుడు భగత్ సింగ్ , మరో ఇద్దరు వైస్రాయికి లేఖ రాశారు. క్షమాభిక్ష ముసాయిదా లేఖపై సంతంకం కోసం భగత్ సింగ్ మిత్రుడు ప్రన్నత్ మెహతా ఆయనను ఉరి తీయడానికి నాలుగు రోజుల ముందు మార్చి 20న జైలులో కలిశాడు. అయితే సంతకం చేయడానికి సింగ్ నిరాకరించాడు. మార్చి 23న ఉరి తీసినట్లు జైలు అధికారులు మరణ ధ్రువీకరణ పత్రాన్ని విడుదల చేశారు. అప్పటి సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ వి.ఎన్. స్మిత్ ప్రకారం, భగత్ సింగ్‌ను ముందుగానే ఉరితీశారు. సాధారణంగా ఉదయం 8 గంటలకు ఉరి తీసేవారు. అయితే ఏమి జరిగిందో ప్రజలు తెలుసుకునే లోగానే ఆయన్ను ఉరితీయాలని నిర్ణయించుకుని...సుమారు రాత్రి 7 గంటల ప్రాంతంలో ఉరి తీశారు. తాపర్ సుఖ్ దేవ్, శివరామ్ రాజ్‌గురు లను లాహోర్ సెంట్రల్ జైలులో తర్వాత ఉరి తీశారు. వారి మృత దేహాలను సట్లెజ్ నది ఒడ్డున రహస్యంగా దహనం చేశారు.సుఖ్ దేవ్ ను ఉరి తీయడానికి ముందు, ఆయన మహాత్మా గాంధీకి ఒక లేఖ వ్రాశాడు. విప్లవ మార్గంలో ఉద్యమిస్తున్న వారిపట్ల మహాత్మా గాంధీ అనుసరిస్తున్న ప్రతికూల ధోరణిని ఈ లేఖలో సుఖ్ దేవ్ విమర్శించాడు. సుఖ్ దేవ్‌కు ఉరి శిక్ష వేయడానికి ఆధారమైన ప్రధాన సాక్ష్యం హంసరాజ్ వోహ్రా ఇచ్చాడు. అయితే సుఖ్ దేవ్ స్వయంగా తన నేరాన్ని అంగీకరించాడని వోహ్రా వివరించాడు. ముగ్గురు త్యాగధనుల వీర మరణాలు వృథా కాలేదు, ఎందరో యువకులను భారత స్వాతంత్ర్యో ద్యమము వైపుకు మరల్చింది.

# భారతీయుల దెబ్బకు టర్కీ అజర్‌బైజాన్ విలవిల!




మన గళం: “చెరపకురా చెడేవు..” అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది. “చెరపకురా చెడేవు..” అంటారు మన పెద్దలు. ఇప్పుడు ఇదే సామెతను టర్కీస్‌లో గుర్తు చేసుకుంటోంది ఆ దేశం. భారతదేశంపై దాడికి పాకిస్తాన్‌కు ఆయుధాలు అందించిన టర్కీని.. కోలుకోలేని దెబ్బతిస్తున్నారు భారతీయులు. బాయ్‌కాట్ టర్కీ అంటూ టూరిజంతోపాటు వస్తువులను కూడా బహిష్కరిస్తున్నారు. ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి భారతీయుల బాయ్‌కాట్ నిర్ణయం పిడుగులా మారింది.

అపకారికి సైతం ఉపకారం చేయడం భారత్ నైజం. కానీ ఆపదలో ఆదుకున్న ఉపకారికి కూడా అపకారం తలపెట్టి తన బుద్ధిని చాటుకుంది టర్కీ. పాకిస్తాన్‌లోని ఉగ్రవాదులు, వారి స్థావరాలను అంతం చేయడమే లక్ష్యంగా ఆపరేషన్ సింధూర్‌ను చేపట్టింది భారత్. దీంతో పాక్‌కు అనుకూలంగా వ్యవహరించిన టర్కీ.. మనదేశంపై దాడి చేసేందుకు క్షిపణులు, డ్రోన్లను సరఫరా చేసింది. ఆ డ్రోన్లతోనే భారత భూభాగంపై దాడి చేసింది పాకిస్తాన్. 2023లో టర్కీని భారీ భూకంపం వణికించినప్పుడు అన్ని దేశాల కంటే ముందు ఆపరేషన్ దోస్త్ పేరుతో ఆదుకుంది భారత ప్రభుత్వం. ఆ మేలును మరిచిపోయిన టర్కీ.. భారత్‌పైనే విషం చిమ్మింది. దీంతో ఎర్డోగాన్ ప్రభుత్వం తీరుపై తీవ్రంగా మండిపడుతున్నారు..భారతీయులు. టర్కీ చేసిన ద్రోహంతో రగిలిపోతున్న భారతీయులు బాయ్‌కాట్‌టర్కీ పేరుతో సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేస్తున్నారు. దీశీఎఖ్ఘబతీఎవఎ అంటూ ఆ దేశం నుంచి దిగుమతి అయ్యే వస్తువులను నిరాకరిస్తున్నారు. టర్కీ పర్యాటకంతో పాటు టర్కీ ఎయిర్ లైన్స్ కోసం మనం ఖర్చు చేసే ప్రతి రూపాయి మన జాతి ప్రయోజనాలకు వ్యతిరేకంగా నిలబడే వారికి మద్దతు ఇస్తుందని.. అందుకే ఈ బాయ్ కాట్ టర్కీ ఉద్యమం అని సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారు. టర్కీతో పాటు పాకిస్తాన్‌కు మద్దతుగా నిలిచిన అజర్‌బైజాన్‌కు కూడా భారతీయులు షాక్ ఇస్తున్నారు. ఆ రెండు దేశాలకు ట్రావెల్ బుకింగ్ సేవలు అందించే పలు ప్రముఖ ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించాయి. అంతే కాకుండా అత్యవసరం అయితే తప్ప ఆ దేశాలకు ప్రయాణాలు పెట్టుకోవద్దని సూచిస్తున్నాయి.

ప్రముఖ టూరిస్ట్ సర్వీసెస్ సంస్థ ‘కాక్స్ అండ్ కింగ్స్’.. టర్కీ అజర్‌బైజాన్‌లకు కొత్త బుకింగ్‌లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. మరో ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీ ఈజ్ మై ట్రిప్ కూడా అత్యవసర పరిస్థితులుంటే తప్ప టర్కీ, అజర్‌బైజాన్‌లను సందర్శించవద్దని కోరింది. ట్రావోమింట్ అనే మరో ట్రావెల్ ప్లాట్‌ఫామ్ కూడా టర్కీ, అజర్‌బైజాన్‌లకు సంబంధించిన అన్ని రకాల ప్రయాణ ప్యాకేజీలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇప్పటికే చేసుకున్న బుకింగ్‌లు రద్దు చేసుకుంటే ఎలాంటి క్యాన్సలేషన్ ఫీజులు వసూలు చేయబోమని స్పష్టం చేసింది. గోవాలో టర్కీష్ పౌరులకు ఎలాంటి వసతి సేవలను అందించకూడదని తాము నిర్ణయించుకున్నట్లు గోవా విల్లాస్ సంస్థ వెల్లడించింది. టర్కీష్ ఎయిర్ లైన్స్‌తో తన భాగస్వామ్యాన్ని ముగించినట్లు గో హెూమ్ స్టేస్ సంస్థ ప్రకటించింది. పర్యాటకంపై ఆధారపడ్డ ఆ దేశాలపై ఈ నిర్ణయం భారీగా ప్రభావం చూపుతోంది. పుణేలోని వ్యాపారులు సైతం టర్కీ యాపిల్స్‌ను బహిష్కరిస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు. దీంతో స్థానిక మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ కనిపించకుండా పోయాయి. పుణే మార్కెట్‌లో టర్కీ యాపిల్స్ సీజన్ టర్నోవర్ రూ.1200 కోట్ల వరకు ఉంటుందని అంచనా. వ్యాపారుల తాజా నిర్ణయం పండ్ల మార్కెట్‌పై తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. అయినప్పటికీ వర్తకులు దీన్ని కేవలం ఆర్థిక నిర్ణయంగా కాకుండా, ప్రభుత్వానికి, సాయుధ బలగాలకు సంఘీభావంగా చూస్తున్నామని చెబుతున్నారు. ఇక ఈ మధ్యకాలంలో టర్కీ మార్బుల్, కార్పెట్స్, డిజైనర్ వేర్స్, ఫర్నిచర్, లైట్స్‌కు కూడా భారత్‌లో డిమాండ్ పెరిగింది. తాజా పరిణామాల నేపథ్యంలో వాటి వ్యాపారంపై కూడా ప్రభావం కనిపిస్తోంది. దీంతో ఇప్పటికే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న టర్కీకి..భారతీయుల నిర్ణయం పిడుగులా మారింది.

## స్వల్పంగా పెరిగిన పసిడి ధర, స్థిరంగా కొనసాగుతున్న వెండి..

మన గళం: గత కొన్ని రోజుల క్రితం ఆల్ టైం హైకి చేరుకున్న పసిడి ధర క్రమంగా దిగివస్తుంది. రెండు రోజులుగా తగ్గుదల చూసిన పసిడి ధరతో దేశీయంగా కూడా పసిడి ధర పరుగుకి కళ్ళెం పడింది అని భావిస్తున్న నేపథ్యంలో నేడు స్వల్పంగా పెరిగింది. అయితే బంగారంతో పాటు వెండి ధరల్లో కూడా హెచ్చుతగ్గులు ఉంటున్నాయి. కానీ గత కొన్ని నెలలుగా కిలో వెండి లక్ష రూపాయలు మార్క్ ని దిగడం లేదు. బంగారం ధరలపై అంతర్జాతీయ మార్కట్ ప్రభావం దేశీయంగా పడుతుంది. డాలర్ మారకం ఆధారంగా పసిడి ధరలు ఉంటాయి. ఈ నేపథ్యంలో దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు ఏర్పడుతున్నాయి. గత రెండు రోజులుగా దిగి వచ్చిన పసిడి ధర ఈ రోజు కొంత మేర పెరిగింది. అయితే ఇప్పుడిప్పుడే యుద్ధ భయాలు తగ్గడంతో అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర తగ్గుతుందని భావిస్తున్న పసిడి ప్రియులకు షాక్ ఇచ్చి స్వల్పంగా పెరుగుదలను నమోదు చేసింది. అయితే బంగారం బాటలో పయనిస్తున్న వెండి ధరలు ఈ రోజు మాత్రం స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ రోజు అంటే మే 14 వ తేదీ బుధవారం తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరల గురించి తెలుసుకుందాం. హైదరాబాద్ లో 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర రూ. 88,560 ఉంది. మంగళవారంతో పోల్చితే రూ.10 పెరిగింది. మరోవైపు ప్యూర్ గోల్డ్‌అంటే 24 క్యారెట్ల 10 గ్రాముల ధర కూడా పది రూపాయలు పెరిగి రూ.96,610 లు గా కొనసాగుతోంది. ఇవే ధరలు తెలుగు రాష్ట్రాల్లో ప్రధాన నగరాలైన రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణం, పొద్దుటూరు, వరంగల్ నగరాల్లో కూడా కొనసాగుతున్నాయి.

ఈ రోజు దేశ రాజధాని ఢిల్లీలో బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 88710 ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96760ఉంది. చెన్నై లో ఈ రోజు 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ 88,560ఉంది. 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.96,610లుగా కొనసాగుతోంది. దేశ రాజధాని ముంబైలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 లు ఉండగా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 96,610 లుగా కొనసాగుతోంది. కోల్‌కతాలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610ఉంది.బెంగళూరులో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610గా కొనసాగుతోంది. కేరళలో ఈ రోజు బంగారం ధర 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ.88,560 ఉంది, ప్యూర్ గోల్డ్ (24 క్యారెట్ల బంగారం) 10 గ్రాములకు రూ. 96,610ఉంది.

బంగారం తర్వాత అత్యధికంగా కొనుగోలు చేసే లోహం వెండి. పండగలు, శుభకార్యాలు ఎ సందర్భంలోనైనా సరే వెండి వస్తువుల కొనుగోలుకు ఆసక్తిని ఎక్కువ చూపిస్తున్నారు. గత కొన్ని ఏళ్లుగా వెండిపై పెట్టుబడులు పెట్టడం లాభసాటిగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో వెండి ధరలు గత కొన్ని రోజులుగా కిలో లక్షకు పైగా ఉంటుంది. అయితే ఈ రోజు వెండి ధరలో ఎటువంటి మార్పులు చోటు చేసుకోలేదు. స్థిరంగా కొనగాతోంది. దీంతో ఈ రోజు కిలోవెండి రూ. 1,08,900లుగా కొనసాగుతోంది.

## పిత్తాశయంలో రాళ్ళు ఎందుకు ఏర్పడతాయో తెలుసా..?




మన గళం: పిత్తాశయంలో రాళ్లు ఏర్పడింతే.. కొన్నిసార్లు ప్రాణాంతకం కావచ్చు. దీనిని నిర్లక్ష్యం చేస్తే, రాళ్ల సంఖ్య వేగంగా పెరుగుతుంది.. రాళ్లు ఎక్కువగా పెరిగితే.. పిత్తాశయం పగిలిపోవచ్చు. ఇది ప్రాణాలను ప్రమాదంలో పడేస్తుంది. పిత్తాశయంలో రాళ్ళు ఉండటం తీవ్రమైన సమస్య.. చాలా సందర్భాలలో పిత్తాశయాన్ని తొలగించాల్సి ఉంటుంది. చాలా సార్లు, నిర్లక్ష్యం కారణంగా, పిత్తాశయంలో వందలాది చిన్న రాళ్ళు ఏర్పడతాయి. కొన్నిసార్లు, చాలా ఎక్కువ రాళ్ళు ఉంటే, పిత్తాశయం కూడా పగిలిపోవచ్చు. ఇది అత్యవసర పరిస్థితి.. అటువంటి పరిస్థితిలో, తక్షణ శస్త్రచికిత్స అవసరం. చాలా సార్లు రోగి పిత్తాశయం చీలిపోవడం వల్ల ప్రాణం పోతుంది.. కాబట్టి, పిత్తాశయ రాళ్ళు ఏర్పడే లక్షణాలు కనిపించిన వెంటనే చికిత్స ప్రారంభించాలి. పిత్తాశయుంలో రాళ్లు ఏర్పడడానికి అనేక కారణాలు ఉన్నాయి. ఈ కారణాలలో రెండు ప్రధాన కారణాలు ఉన్నాయి. కొలెస్ట్రాల్, బిలిరుబిన్ వర్ణద్రవ్యం పెరుగుదల పిత్తాశయంలో రాళ్ళు ఏర్పడటానికి కారణమవుతుంది. పిత్తాశయంలో 80 శాతం పిత్తాశయ రాళ్ళు ఏర్పడటానికి కొలెస్ట్రాల్ కారణం.. ఇరవై శాతం కేసులలో మాత్రమే, బిలిరుబిన్ - కాల్షియం కారణంగా రాళ్ళు ఏర్పడతాయి. అందువల్ల, మీ కొలెస్ట్రాల్‌ను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవడం ముఖ్యం. దీనితో పాటు, బిలిరుబిన్- కాల్షియం పరీక్షలు కూడా చేయాలి. దీనితో పాటు, మీ ఆహారాన్ని సమతుల్యంగా ఉంచుకోండి. తద్వారా శరీరంలో కొలెస్ట్రాల్ - బిలిరుబిన్ పెరగవు. పిత్తాశయంలో రసాయన అసమతుల్యత రాళ్ళు ఏర్పడటానికి కారణమవుతుందని మీా న్యూఢిల్లీలోని గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగానికి చెందిన మాజీ డాక్టర్ అనన్య గుప్తా వివరించారు. పిత్తంలో కొలెస్ట్రాల్, కాల్షియం గ్లైకోలేట్, బిలిరుబిన్ అధిక స్థాయిలో ఉండటం వల్ల రాళ్ళు ఏర్పడతాయి. దీనితో పాటు, పిత్తాశయం పూర్తిగా ఖాళీ కానప్పుడు, రాళ్ళు కూడా ఏర్పడతాయి. దీనితో పాటు, వంశపారంపర్య కారణాలు కూడా ఉన్నాయి. కుటుంబంలో ఎవరికైనా పిత్తాశయ రాళ్ల చరిత్ర ఉంటే, దీనికి ఎక్కువ ప్రమాదం ఉంటుంది. పురుషుల కంటే స్త్రీలలో పిత్తాశయ రాళ్ళు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. గర్భనిరోధక మాత్రలు తీసుకోవడం వల్ల ఈ ప్రమాదం మరింత పెరుగుతుంది. వయస్సు పెరగడం- తగినంత నీరు త్రాగకపోవడం కూడా ప్రమాదాన్ని పెంచుతుంది. పిత్తాశయ రాళ్ళు ఏర్పడకుండా నిరోధించడానికి ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోండి. కొవ్వు, కొలెస్ట్రాల్ అధికంగా ఉండే ఆహారాలకు దూరంగా ఉండండి. క్రమం తప్పకుండా వ్యాయామం చేయండి.. మీ బరువును అదుపులో ఉంచుకోండి. తగినంత మోతాదులో నీరు త్రాగాలి. డీహైడ్రేషన్ నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోండి. పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు, ఇతర ఆరోగ్యకరమైన ఆహారాలను ఆహారంలో చేర్చండి. వాటిని తీసుకోవడం వల్ల పిత్తాశయ రాళ్ల ప్రమాదాన్ని తగ్గించవచ్చు. పిత్తాశయంలో పిత్తాశయ రాళ్ళు ఉండే అవకాశం ఉంటే, అప్పుడు వైద్యుడితో తనిఖీ చేయించుకోండి.

# వేసవి వేడికి ఉక్కిరిబిక్కిరి అవుతున్నారా..?



మన గళం: వేసవి వేడిలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతి సిద్ధమైన డ్రింక్స్ లలో బత్తాయి జ్యూస్ ప్రత్యేకమైనది. ఇందులో ఉండే విటమిన్ లు, ఖనిజాలు శరీరానికి శక్తిని అందించడమే కాదు.. జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగడం వల్ల శక్తి, చర్మ ఆరోగ్యం, హైడ్రేషన్ మెరుగవుతుంది.వేసవి కాలంలో అధిక ఉష్ణోగ్రతలతో శరీరం నీరసం చెందే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఇలాంటి సమయంలో శరీరాన్ని చల్లగా ఉంచే ప్రకృతిసిద్ధమైన డ్రింక్ లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. వాటిలో బత్తాయి జ్యూస్ అత్యుత్తమమైనదిగా చెప్పవచ్చు. ఈ పండులో విటమిన్ సి, విటమిన్ ఎ, ఫోలేట్, పొటాషియం, మెగ్నీషియం, ఫాస్ఫరస్, ఐరన్, ఫైబర్ తోపాటు శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్లు లభిస్తాయి. ఇవన్నీ శరీరానికి అవసరమైన మూలకాలు. ప్రతి రోజు బత్తాయి రసం తాగడం వల్ల ఈ పోషకాలు నిత్యం అందుతాయి. వేడి వల్ల శరీరం బలహీనంగా మారినప్పుడు గ్లాసంత బత్తాయి రసం తాగితే తక్షణం శక్తిని తిరిగి పొందే అవకాశం ఉంది. ఇది శరీరాన్ని ఉల్లాసంగా ఉంచుతుంది. వేడి వల్ల ఏర్పడే నీరసం, తలనొప్పి వంటి లక్షణాల నుంచి ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ తాగడం వల్ల లోపలుండే వేడి తగ్గిపోతుంది. వేసవిలో అధికంగా కనిపించే హీట్ స్ట్రోక్ నుంచి రక్షణ లభిస్తుంది. శరీర ఉష్ణోగ్రతను స్థిరంగా ఉంచే సహజ మార్గాల్లో ఇది ఒకటి. విటమిన్ సి శరీరంలో రోగాలకు ప్రతిఘటించే శక్తిని పెంపొందిస్తుంది. ఈ పండు ద్వారా తీసుకునే జ్యూస్ ఈ శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ప్రతిరోజూ కొద్దిపాటి బత్తాయి రసం తాగటం వల్ల మానసిక శక్తి కూడా ఉత్సాహంగా ఉంటుంది. ఈ డ్రింక్ తాగడం వల్ల చర్మంపై సహజమైన కాంతి కనిపిస్తుంది. వేసవిలో చర్మం పొడిబారే అవకాశం ఎక్కువగా ఉంటే.. బత్తాయి జ్యూస్ తాగడం ద్వారా చర్మం మృదువుగా, ఆరోగ్యంగా మారుతుంది. బత్తాయి రసం జీర్ణక్రియను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. మలబద్ధకం, గ్యాస్, అసిడిటీ వంటి సమస్యలను తగ్గించే గుణాలు ఇందులో ఉన్నాయి. వేసవిలో తక్కువ ఆహారం తీసుకునే సమయంలో జీర్ణక్రియ సహజంగా జరిగేందుకు ఇది ఎంతో మేలు చేస్తుంది. వేసవిలో శరీరాన్ని చల్లగా ఉంచడం, శక్తిని నిలుపుకోవడం, చర్మ ఆరోగ్యం పరిరక్షించుకోవడం కోసం బత్తాయి జ్యూస్ నిత్యం తీసుకోవడం చాలా ఉపయోగకరం. సహజంగా లభించే ఈ రసం తాగడం వల్ల ఆరోగ్యం ఎంతో మెరుగుపడుతుంది.

# ఎగ్స్‌ని ఎలా తింటే ఆరోగ్యానికి మంచిది..?



మన గళం: ఎగ్స్ మన రోజువారీ ఆహారంలో ముఖ్యమైన ప్రోటీన్ మూలంగా నిలుస్తున్నాయి. కానీ వాటిని తినే తీరు గురించి చాలా మందిలో అనేక సందేహాలు ఉంటాయి. నేరుగా ఉడికించి తినడం మంచిదా..? లేక కూరగాయలతో కలిపి ఆమ్లెట్ రూపంలో తీసుకోవాలా..? అనే ప్రశ్న చాలా మంది లోనూ కనిపిస్తుంది. ఉడికిన ఎగ్స్ లో శరీరానికి అవసరమైన ప్రోటీన్ తో పాటు విటమిన్‌-ూా, దీ12, ఐ, జు, ఐరన్, జింక్ వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. ఒక సాధారణ ఉడికిన ఎగ్ లో దాదాపు 6 గ్రాముల నాణ్యమైన ప్రోటీన్ ఉంటుంది. ఇది శరీర కణాల పునరుద్ధరణకు, కండరాల అభివృద్ధికి ఎంతో సహకరిస్తుంది. ముఖ్యంగా బరువు తగ్గే ప్రయత్నంలో ఉన్నవారు ఉడికిన ఎగ్స్ తీసుకుంటే తక్కువ కేలరీలతో ఎక్కువ ప్రోటీన్ అందుకుంటారు. అదనంగా నూనె లేదా మసాలా పదార్థాలు వాడకపోవడం వల్ల శరీరానికి హానికరమైన కొవ్వులు చేరకుండా ఉంటాయి.ఆమ్లెట్ లో టమాటా, క్యారెట్, బీన్స్, ఉల్లిపాయ వంటి కూరగాయలు కలిపితే జీర్ణవ్యవస్థకు అవసరమైన ఫైబర్, విటమిన్ లు లభిస్తాయి. ముఖ్యంగా ఉదయాన్నే తినే బ్రేక్‌ఫాస్ట్ గా ఇది శక్తినిచ్చే ఆహారంగా పని చేస్తుంది. కానీ కొందరు ఆమ్లెట్ తయారీలో ఎక్కువ నూనె, వెన్న, జున్ను వంటి అధిక కొవ్వు పదార్థాలు వాడుతారు. ఇలా చేస్తే ఆరోగ్యానికి ఉపయోగకరమైన ఆహారం హానికరంగా మారుతుంది. ఎక్కువ కేలరీలు, కొవ్వు శాతం పెరగడం వల్ల గుండె సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది.ఉడికిన ఎగ్స్ తినడం వల్ల తక్కువ నూనెతో ఎక్కువ ప్రోటీన్, ఖనిజాలు అందుతాయి. అయితే ఆమ్లెట్ లో కూరగాయలు కలవడం వల్ల పోషక విలువలు ఇంకా పెరుగుతాయి. కానీ ఇందులో నూనె పరిమితంగా వాడాలి. తక్కువ నూనెతో తయారైన ఆమ్లెట్ శరీరానికి నెమ్మదిగా శక్తిని అందిస్తుంది. అలాగే గర్భిణులు, శారీరక శ్రమ ఎక్కువగా చేసే వారు మాత్రం ఆమ్లెట్ రూపంలో తీసుకుంటే శక్తిని పొందగలరు. ఎగ్స్ ని ఎలా తినాలో అనే విషయం పూర్తిగా వ్యక్తిగత అవసరాలపై ఆధారపడి ఉంటుంది. బరువు తగ్గాలని భావిస్తున్న వారు ఉడికిన రూపంలో తీసుకోవడం ఉత్తమం. కండరాల పెరుగుదల కోసం ప్రోటీన్ అవసరం ఉన్నవారు ఆమ్లెట్ తీసుకోవచ్చు. కానీ ఈ రెండింట్లోనూ పరిమిత మోతాదు పాటించడం ముఖ్యమైన విషయం. అలాగే ఎగ్స్ నాణ్యత ఉన్నవే తీసుకోవాలి. ఎగ్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయి. కానీ వాటిని తినే పద్ధతి.. తయారీ విధానం సరైనదిగా ఉండాలి. తక్కువ కేలరీలు కావాలంటే ఉడికిన ఎగ్స్ మంచి ఎంపిక. శక్తి అవసరం ఉన్నవారికి కూరగాయల ఆమ్లెట్ ఉపయోగకరం. మన శరీర అవసరాలను బట్టి ఏ రూపంలో అయినా తినవచ్చు.

# పాలతో అన్నం తినే అలవాటు ఉందా?

మన గళం: పాలు-అన్నం మిశ్రమం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. పైగా ఇలా తింటే జీర్ణం కావడం చాలా సులభం. ఇది శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. పాలు, అన్నం పోషక ప్రయోజనాలు గురించి చెప్పాలంటే.. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. పాలల్లో అన్నం వేసుకుని తినడం చాలా మందికి ఇష్టం. దీనిని తయారు చేయడం చాలా సులభం. ఇక జీర్ణం కావడం కూడా సులభమే. పాలు, అన్నం మిశ్రమం పోషకాలతో సమృద్ధిగా ఉంటుంది. ఇది శరీరానికి వివిధ ప్రయోజనాలను అందిస్తుంది. పాలు, అన్నం పోషక ప్రయోజనాలు గురించి చెప్పాలంటే.. పాలలో కాల్షియం, ప్రోటీన్, విటమిన్ డి, విటమిన్ బి12 ఉంటాయి. ఇవి ఎముకలు, దంతాలు, కండరాలు, నరాలను బలోపేతం చేస్తాయి. ఎర్ర రక్త కణాల ఉత్పత్తికి కూడా సహాయపడుతుంది. బియ్యంలో కార్బోహైడ్రేట్లు ఉంటాయి. ఇవి శక్తికి మూలం. పాలు అన్నం త్వరిత శక్తిని అందిస్తుంది. ముఖ్యంగా ఉదయం పూట తినడం వల్ల రోజంతా శక్తి స్థాయిలను నిర్వహించడానికి సహాయపడుతుంది. జీర్ణ ప్రయోజనాలు అందిస్తాయి. పాలు, అన్నం సులభంగా జీర్ణమవుతాయి. పాలతో సమస్య లేని వారికి, పాలతో అన్నం ఒక కంఫర్ట్ ఫుడ్. ఇది అధిక సమయం కడుపు నిండుగా ఉంచడానికి సహాయపడుతుంది. తద్వారా అతిగా తినే ధోరణిని తగ్గిస్తుంది. అయితే పాలు జీర్ణం కావడంలో సమస్యలు ఉన్నవారికి పాలతో అన్నం తినడం కూడా సమస్యలను కలిగిస్తుంది. అంతేకాకుండా పాలు, అన్నం కలిపి తినడం వల్ల కడుపులో ఆమ్లం ఉత్పత్తి అవుతుంది. పాలు, బియ్యం కేలరీలు అధికంగా ఉండే ఆహారాలు. ఇవి బరువు పెరగడానికి దారితీస్తాయి. దీన్ని క్రమం తప్పకుండా తింటే బరువు పెరిగే అవకాశం ఉంది. అయితే బరువు పెరిగే ప్రమాదం ఎక్కువగా ఉన్నవారు అప్పుడప్పుడు మితంగా తినవచ్చు. అయితే తిన్న వెంటనే నిద్రపోకూడదు. పాలన్నం తిన్న వెంటనే నిద్రపోతే జీర్ణక్రియకు అంతరాయం కలిగిస్తుంది. అన్నింటికంటే ముఖ్యంగా పాలన్నం చాలా పోషకమైన ఆహారం. కానీ దానిని తినడానికి ముందు శారీరక స్థితి, ఆహారపు అలవాట్లను పరిగణనలోకి తీసుకోవాలి. అవసరమైతే వైద్యుల సలహా తీసుకుని ఆపై తినడం బెటర్.



మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

## తొలి ప్రయత్నంలోనే భారీ సక్సెస్

మన గళం: హీరోయిన్లు నిర్మాతలుగా మారడం కొత్తేమి కాదు. సావిత్రి కాలం నుంచే ఉన్నది ఆ ట్రెండ్. కానీ చాలామంది అగ్ర కథానాయికలు నిర్మాతలుగా మారి చేతులు కాల్చుకున్నారు. ఎంతో నష్టపోయారు. నిర్మాణం గురించి అవగహన లేకపోవడం, విపరీతంగా ఖర్చు పెట్టడం, నమ్మి బాధ్యతలు అప్పచెప్పితే వాళ్ళు మోసం చెయ్యడం వంటి కారణాల వల్ల సావిత్రి, జయసుధ, సౌందర్య.. ఇలా ఎందరో నష్టపోయారు. తాజాగా సమంత నిర్మాణ రంగంలోకి అడుగుపెట్టింది. అయితే, ఆమె తాను ఎంతో తెలివైన దానిని అని నిరూపించుకుంది. స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగా భారీ సక్సెస్‌ను అందుకున్నారు. ట్రా లా లా మూవింగ్ పిక్చర్స్ అనే తన సొంత బ్యానర్ మీద నిర్మించిన తొలి చిత్రం 'శుభం'. ఈ మూవీ మే 9వ తేదీన విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోంది. ఇప్పటికే ఈ చిత్రానికి ఆడియెన్స్ నుంచి మంచి స్పందన లభించింది. మంచి కలెక్షన్లు వస్తున్నాయి. ఇక సినిమాకి మంచి ప్రశంసలు దక్కాయి. మంచి రివ్యూస్ వచ్చాయి. మొత్తానికి నిర్మాతగా సమంత మంచి సక్సెస్‌ను అందుకుంది. ఈ చిత్రంలో హర్షిత్ రెడ్డి, గవిరెడ్డి శ్రీనివాస్, చరణ్ పేరి, శ్రియ కొంతం, శ్రావణి లక్ష్మి, షాలిని కొండేపూడి, వంశీధర్ గౌడ్ తదితరులు నటించారు. ఈ సినిమాలో సమంత అతిధి పాత్రలో మెరిసిన సంగతి తెలిసిందే.






## అంచనాలు తగ్గించుకున్న సితారే

మన గళం: అమీర్ ఖాన్ గంపెడాశలు పెట్టుకున్న సితారే జమీన్ పర్ ట్రైలర్ విడుదలయ్యింది. రిలీజ్ డేట్ ఇంకా నెల రోజులకు పైగానే ఉన్నా హైప్ ప్లస్ బిజినెస్ కోసం అమీర్ చాలా త్వరగా వదిలేశారు. ఆర్ఎస్ ప్రసన్న దర్శకత్వం వహించగా ఫ్యాన్స్ లో దీని మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. మూడున్నర నిమిషాల సుదీర్ఘమైన ట్రైలర్ లో కథ మొత్తం చెప్పేశారు. తన ప్రవర్తన కారణంగా బాస్కెట్ బాల్ కోచ్ కు కోర్టు విచిత్ర శిక్ష విదిస్తుంది. అదేంటంటే మానసిక ఎదుగుదల సరిగా లేని ఒక బృందానికి కోచింగ్ ఇవ్వడం. ఇష్టం లేకపోయినా బాధ్యతను తీసుకున్న సదరు కోచ్ కు మొదటి రోజు నుంచే చుక్కలు కనిపిస్తాయి. చిత్ర విచిత్రంగా ఉన్న వాళ్ళ ప్రవర్తనలను ఒక తాటిపైకి తీసుకొచ్చి మ్యాచ్ ఎలా గెలిపించాడనే పాయింట్ మీద సితారే జమీన్ పర్ నడుస్తుంది. కాన్సెప్ట్ పరంగా చూస్తే తారే జమీన్ పర్, చెక్ దే ఇండియా, దంగల్ లాంటి చాలా సినిమాల షేడ్స్ ఇందులో కనిపించాయి. కాకపోతే ఇక్కడ మెంటల్ డిసేబుల్డ్ కాన్సెప్ట్ తప్ప మిగిలిన డ్రామా అంతా చాలాసార్లు చూసినట్టే అనిపిస్తుంది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఇవే తరహా అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిస్ట్ గా అమీర్ తనవరకు న్యాయం చేసేలా ఉన్నా కంటెంట్ మాత్రం పాత సీసాలో కాసింత కొత్త సారాలా కనిపిస్తున్న మాట వాస్తవం .బాలీవుడ్ బాక్సాఫీస్ కు అమీర్ ఖాన్ కొత్త ఉత్సాహం తెస్తాడనే ఆశతో బయ్యర్లు ఎదురు చూస్తున్నారు. చావా తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ దక్కలేదు. తర్వాత వచ్చినవి అంతంత మాత్రంగా ఆడాయి. కేసరి చాప్టర్ 2, రైడ్ 2 కొంత వరకు బాగానే వెళ్తున్నా వంద కోట్లు దాటేందుకు కిందా మీద పడ్డాయి కనక వాటిని ఇండస్ట్రీ హిట్స్ గా పరిగణించలేని పరిస్థితి.

## వీరమల్లు విడుదలకు ముహూర్తం కుదిరింది



మన గళం: వాయిదాల మీద వాయిదాలతో అభిమానుల సహనానికి పెద్ద పరీక్ష పెడుతూ వచ్చిన హరిహర వీరమల్లు విడుదల తేదీ వ్యవహారం చివరి ఘట్టానికి చేరుకున్నట్టు లేటెస్ట్ అప్డేట్. డిస్ట్రిబ్యూటర్స్ నుంచి వస్తున్న విశ్వసనీయ సమాచారం మేరకు జూన్ 13 ఈ ప్యాన్ ఇండియా మూవీ రిలీజ్ చేసేందుకు నిర్మాత ఏఎం రత్నం ఏర్పాట్లు మొదలుపెట్టినట్టు సమాచారం. బయ్యర్ల దగ్గర బిజినెస్ డీల్స్ పూర్తి చేయడానికి రిలీజ్ డేట్ కీలకం కాబట్టి ఆ మేరకు నిర్ణయం తీసుకున్నారని తెలిసింది. ముందు జూన్ మొదటి వారమే అనుకున్నారు కానీ టైం సరిపోదనే ఉద్దేశంతో రెండో వారానికి షిఫ్ట్ అయినట్టు ఇన్ సైడ్ న్యూస్. ఒకరకంగా ఇది మంచి డేటే. ఎందుకంటే ఫస్ట్ వీక్ లో కమల్ హాసన్ తగ్ లైఫ్ వస్తుంది. జూన్ 20 కుబేర ఉంది. ఆపై వారం 27 కన్నప్ప దిగుతాడు. సో ఉభయకుశలోపరి సూత్రం ప్రకారంగా ఇది సేఫ్ గేమ్ అవుతుంది. పాజిటివ్ టాక్ వస్తే పవన్ ఎంతలేదన్నా రెండు వారాలకు పైగానే స్ట్రాంగ్ రన్ రాబడతాడు. బ్లాక్ బస్టర్ అనిపించుకుంటే నెల రోజులు నిశ్చింతగా ఉండొచ్చు. టీమ్ అయితే ఆ నమ్మకంతోనే ఉంది. ప్రస్తుతం ట్రైలర్ కట్ పనులు జరుగుతున్నాయి. ఆర్ఆర్ఆర్ కన్సర్ట్ కోసం లండన్ వెళ్లిన కీరవాణి తిరిగి రాగానే రీ రికార్డింగ్ మొదలుపెట్టాలి. విడుదల తేదీకి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. సో హరిహర వీరమల్లు పార్ట్ 1 స్పిరిట్ వర్సెస్ స్వోర్డ్ కు రంగం సిద్ధమైనట్టే. ఓజి ఎలాగూ సెప్టెంబర్ లో వచ్చే సూచనలు ఉన్నాయి కనక మధ్యలో మూడు నెలల గ్యాప్ సరిపోతుంది.

## బబ్లీగా ఉండే క్యారెక్టర్‌లో కనిపిస్తా



మన గళం: బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్ హీరోలుగా నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ భైరవం. విజయ్ కనకమేడల దర్శకత్వంలో శ్రీ సత్యసాయి ఆర్ట్ బ్యానర్ పై కె.కె. రాధామోహన్ నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని పెన్ స్టూడియోస్ అధినేత డా. జయంతిలాల్ గడా సమర్పిస్తున్నారు. ఈ చిత్రంలో హీరోయిన్స్ గా అదితి శంకర్, ఆనంది, దివ్యా పిళ్ళై నటిస్తున్నారు. భైరవం మే 30న థియేటర్లలో విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ అదితి శంకర్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ "ఈ సినిమాలో బబ్లీగా ఉండే క్యారెక్టర్‌లో కనిపిస్తాను. ఇది నా ఒరిజినల్ క్యారెక్టర్‌కి దగ్గరగానే ఉంటుంది. ఈ మల్టీస్టార్ సినిమాలో నటించడం మరచిపోలేని అనుభూతినిచ్చింది. హీరోలు బెల్లంకొండ సాయి శ్రీనివాస్, మనోజ్ మంచు, నారా రోహిత్‌లు తమిళ్ మాట్లాడతారు. దీంతో ఈ సినిమాలో నటించడం సులభంగా అనిపించింది. ముగ్గురు హీరోలు అద్భుతంగా నటించారు. శ్రీ చరణ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. నాకు డ్యాన్స్ చాలా ఇష్టం. ఇందులో రెండు డాన్సింగ్ నెంబర్స్ ఉన్నాయి. ఆ రెండు కూడా నాకు ఫేవరెట్. -నిర్మాత రాధమోహన్ ప్రతిరోజు సెట్‌కి వచ్చేవారు. షూటింగ్‌ని చాలా ఎంజాయ్ చేసేవారు. విజయ్ కనకమేడల – చాలా మంచి క్లారిటీ ఉన్న డైరెక్టర్. ఆయనకు ఆర్టిస్టుల నుంచి ఎలాంటి నటనను రాబట్టు కోవాలో తెలుసు"అని అన్నారు.

# ఉప్పల్‌కు మొండి చెయ్యి



మన గళం: భారత్– పాకిస్థాన్ దేశాల మధ్య నెలకొ న్న ఘర్షణ వాతావరణం నేపథ్యం లో ఐపిఎల్ సీజన్ 2025ను భారత క్రికెట్ బోర్డు (బిసిసిఐ) మ ధ్యలోనే నిలిపి వేసింది. అయితే యుద్ధ మేఘాలు తొలగిపోయి ఇరు దేశాల మధ్య సయోధ్య కుదరడంతో ఐపిఎల్‌ను తిరిగి నిర్వహించాలని బిసిసిఐ నిర్ణయించింది. ఈ మేరకు సోమవారం రీషెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. టోర్నమెంట్‌లో మిగిలిన 17 మ్యాచ్‌లను నిర్వహించేందుకు బిసిసిఐ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐపిఎల్ మధ్యలో ఆగిపోయే సమయానికి హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో మూడు మ్యాచ్‌లు జరగాల్సి ఉంది. ఇందులో ఒకటి లీగ్ మ్యాచ్ కాగా, మరో రెండు ప్లేఆఫ్ మ్యాచ్‌లు ఉన్నాయి. కానీ, తాజా షెడ్యూల్‌లో హైదరాబాద్‌కు ఒక్క మ్యాచ్ కూడా కేటాయించలేదు. నిజానికి సరిహద్దుల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల దృష్టా దక్షిణాదిలోని హైదరాబాద్, చెన్నై, బెంగళూరులలోనే మిగిలిన మ్యాచ్‌లను నిర్వహిస్తారని అందరూ భావించారు. ఐపిఎల్ నిర్వాహకులు మాత్రం అందరి అంచనాలను తారుమారు చేస్తూ ఉత్తరాది నగరాల్లోనే ఎక్కువ మ్యాచ్‌లను నిర్వహించాలని నిర్ణయించారు. హైదరాబాద్, చెన్నైలకు ఒక్క మ్యాచ్ కూడా దక్కలేదు. సౌత్‌లో ఒక్క బెంగళూరుకు మాత్రమే ఛాన్స్ లభించింది. ఇక ఉత్తరాదికి చెందిన లక్నో, అహ్మదాబాద్, ఢిల్లీ, జైపూర్, కోల్‌కతా, ముంబైలకు మిగిలిన మ్యాచ్‌లు నిర్వహించే అవకాశం దక్కింది. హైదరాబాద్‌కు మాత్రం ఐపిఎల్ నిర్వాహకులు మొండిచెయ్యి చూపారు. ఒక్క మ్యాచ్ కూడా కేటాయించక పోవడంతో అభిమానుల్లో నిరాశ నెలకొంది. ఇతర నగరాలతో పోల్చితే హైదరాబాద్‌లో జరిగే మ్యాచ్‌లకు అభిమానుల నుంచి మంచి స్పందన లభించడం ఆనవాయితీగా వస్తోంది. సన్‌రైజర్స్ హైదరాబాద్ ఇంకా మూడు లీగ్ మ్యాచ్‌లు ఆడాల్సి ఉండగా ఉప్పల్‌కు ఒక్కటి కూడా కేటాయించక పోవడంతో అభిమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోల్‌కతాతో జరగాల్సిన మ్యాచ్ అర్ధాంతరంగా రద్దు కావడంతో టికెట్లు కొనుగోలు చేసిన అభిమానులు ఆవేదనకు గురయ్యా రు. రీషెడ్యూల్‌లో హైదరాబాద్‌కు కనీసం ఒక్క మ్యాచ్ అయినా కేటాయిస్తారని భావించినా నిరాశే మిగిలింది.




# విజయవంతమైన కెప్టెన్ విరాట్ కోహ్లి



మన గళం: ఇంగ్లండ్ పర్యటనకు ముందు క్రికెట్ అభిమానులకు చేదు వార్త. టీమిండియా రన్ మెషిన్, టెస్ట్ క్రికెట్ ఫార్మాట్‌లో విజయవంతమైన కెప్టెన్ విరాట్ కోహ్లీ టెస్టులకు వీడ్కోలు పలుకుతున్నట్లు ప్రకటించాడు. ఈ మేరకు ఇన్‌స్టాగ్రామ్‌లో సోమవారం భావోద్వేగభరిత పోస్ట్ పెట్టాడు. "14 ఏళ్ల క్రితం తొలిసారిగా టెస్టు క్రికెట్ జెర్సీ ధరించా.. తెల్ల జెర్సీలో ఆడటం వ్యక్తిగతంగా నా మనసుకు చాలా ప్రత్యేకమైనది. నిశ్శబ్దమైన ఆనందం.. సుదీర్ఘమైన రోజులు.. ఎవరికీ కన్పించని చిన్న చిన్న క్షణాలు నాతో ఎప్పటికీ ఉంటాయి అలాంటి ఈ ఫార్మాట్ నుంచి దూరం జరగడం అంత తేలిక కాదు. కానీ, నా నిర్ణయం సరైనదే అనిపిస్తోంది. ఈ ఫార్మాట్ కోసం నేను ఎంతో ఇచ్చా. నేను ఆశించిన దానికంటే ఎక్కువే ఇది నాకు తిరిగిచ్చింది. మనసు నిండా సంతృప్తితో, కృతజ్ఞతాభావంతో దీని నుంచి వైదొలుగుతున్నా.." అని కోహ్లీ తన పోస్టులో రాసుకొచ్చాడు. కాగా.. గతేడాది టి20 ప్రపంచకప్ గెలిచిన అనంతరం రోహిత్ శర్మ, కోహ్లీ, జడేజా ఆ ఫార్మాట్‌కు గుడ్‌బై చెప్పారు. ఇటీవల రోహిత్ టెస్టు క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించగా.. తాజాగా కోహ్లి కూడా రిటైర్ అవుతున్నట్లు బిసిసిఐ సమాచారమిచ్చాడు. 2011 మధ్యలో టెస్టు క్రికెట్‌లోకి అడుగుపెట్టిన కోహ్లీ.. ఇప్పటివరకు 123 టెస్టుల్లో 46.85సగటుతో 9,230 పరుగులు సాధించాడు. ఇందులో 30 శతకాలు, 31 అర్ధ సెంచరీలు ఉన్నాయి. టెస్టుల్లో 46.85 సగటు సాధించిన నాల్గో బ్యాటర్ కోహ్లి మాత్రమే. ఈ ఫార్మాట్‌లో విరాట్ వ్యక్తిగత అత్యధిక స్కోరు 254 పరుగులు. 2025 జనవరి 3న ఆస్ట్రేలియాతో చివరి టెస్టు ఆడాడు. టెస్టుల్లో ఎన్నో గొప్ప ఇన్నింగ్స్‌లు ఆడిన విరాట్.. పదివేల పరుగుల మైలురాయికి కొద్ది దూరంలోనే నిలిచి.. ఈ ఫార్మాట్ నుంచి వైదొలిగాడు.

# 2027 ప్రపంచకప్‌కు కోహ్లీ, రోహిత్ డౌటే..



మన గళం: టీం ఇండియా స్టార్ క్రికెటర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు.. టెస్ట్ క్రికెట్ నుంచి రిటైర అవుతున్నట్లు ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో వీరిద్దరి అభిమానులు ఎంత మనస్తాపానికి గురయ్యారు. గత ఏడాది జరిగిన టి–20 ప్రపంచకప్ విజయం తర్వాత వీరిద్దరు టి–20 ఫార్మాట్ నుంచి రిటైర్ అయ్యాడు. ఇప్పుడు టెస్టుల నుంచి తప్పుకోవడంతో కేవలం వన్డేల్లో మాత్రమే వీరిరువురి ఆట చూసే ఛాన్స్ ఫ్యాన్స్‌కి లభిస్తుంది. రోహిత్ కెప్టెన్సీలో టి–20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీని భారత్ సొంత చేసుకుంది. వన్డే ప్రపంచకప్ కూడా ఫైనల్స్‌కు వెళ్లి చేజార్చుకుంది. ఇప్పుడు రోహిత్, విరాట్ టార్గెట్ వన్డే ప్రపంచకప్పే. అయితే ఇది జరిగే అవకాశాలు చాలా తక్కువగా ఉన్నాయని టిం ఇండియా క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ అభిప్రాయపడ్డారు. ఇద్దరు వన్డేల్లో గొప్ప ఆటగాళ్లని, 2027ల సెలక్షన్ కమిటీ ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో మనం చెప్పలేమని అన్నారు. "రోహిత్, కోహ్లీ ప్రపంచకప్ జట్టులో ఉంటారో లేదో.. చెప్పలేం. ఒకవేళ సెలక్షన్ కమిటీ వాళ్లపై నమ్మకం ఉంచితే ఇద్దరు మరో ప్రపంచకప్ ఆడుతారు. నా అభిప్రాయం ప్రకారం అయితే.. వాళ్లు 2027 ప్రపంచకప్ ఆడరు. వచ్చే ఏడాది ఒకవేళ వాళ్లిద్దరు మంచి ఫామ్‌లోకి వస్తే.. అది కూడా శతకాలు బాదితేనే అప్పుడు దేవుడు కూడా వాళ్లను జట్టు నుంచి దూరం చేయలేడు" అని గవాస్కర్ పేర్కొన్నారు.

# పంజాబ్, ఢిల్లీ మ్యాచ్ మళ్లీ నిర్వహిస్తాం

మన గళం: పంజాబ్, ఢిల్లీ జట్ల ధర్మశాల వేదికగా జరుగుతున్న ఐపిఎల్ మ్యాచ్‌ను బిసిసిఐ అర్ధాంతరంగా నిలిపివేసింది. భారత్–పాక్ దేశాల మధ్య ఉద్రిక్తతల నేపథ్యంలో బిసిసిఐ ఈ నిర్ణయం తీసుకుంది. ఐపిఎల్ పునఃప్రారంభ షెడ్యూల్‌లో అర్ధాంతంగా నిలిచిన మ్యాచ్ గురించి బిసిసిఐ ఎలాంటి ప్రకటన చేయలేదు. ఈ క్రమంలో బిసిసిఐ ఆ మ్యాచ్‌ను తిరిగి మళ్లీ నిర్వహిస్తామని మంగళవారం ప్రకటించింది. ఆరోజు మ్యాచ్ నిలిచే సమయానికి పంజాబ్ జట్టు 10.1 ఓవర్లలో వికెట్ నష్టానికి 122 పరుగులు చేసింది. సాధారణంగా మ్యాచ్ రద్దయితే ఇరుజట్లకు చెరో పాయింట్ కేటాయిస్తారు. కానీ, రెండు టీమ్‌లకు పాయింట్లు కేటాయించడంపై బిసిసిఐ స్పందించలేదు. మే 24న జైపూర్‌లో పంజాబ్, ఢిల్లీ తలపడనున్నట్లు తాజాగా ప్రకటించింది. పంజాబ్ ఇప్పటివరకు 11 మ్యాచ్‌లు ఆడి 15 పాయింట్లతో ఉంది. మిగిలిన మూడు మ్యాచ్‌ల్లో ఒక దాంట్లో గెలిచినా ఆ జట్టు ప్లే ఆఫ్స్ చేరడం ఖాయం. ఐపిఎల్ పునఃప్రారంభ షెడ్యూల్ ప్రకారం బెంగుళూరు, జైపూర్, ఢిల్లీ, లక్నో, అహ్మదాబాద్, ముంబయిల్లో లీగ్ మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫైనల్ జూన్ 3న జరగనుంది.

Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310